జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**ఒమన్ జోక్యం చేసుకుంటే ఊరుకోబోం**

**ఒమన్‌పై బాంబులతో దాడి చేస్తాం**

**హర్మూజ్ సంక్షోభంపై ఒమన్ జోక్యం!**

**తీవ్రంగా హెచ్చరించిన డొనాల్డ్ ట్రంప్**

న్యూఢిల్లీ,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో వ్యూహాత్మకంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన హర్మూజ్ జలసంధి సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ

మిగతా 2లో..

**జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ**

**2 లక్షల మందికి ఉపాధి కల్పనే లక్ష్యం**

**ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 18 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 164 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## యువ నాయకులకు ప్రాధాన్యం

- మహిళలకు కూడా గణనీయమైన ప్రాతినిధ్యం
- బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం ప్రకటన
- పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వెల్లడి
- జాతీయ కార్యదర్శులుగా 16మందికి అవకాశం
- 13మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం
- తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా దక్కని చోటు




న్యూఢిల్లీ,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొత్త జాతీయ టీమ్‌ను ప్రకటించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నేతృత్వంలో పనిచేయనున్న కొత్త కార్యవర్గంలో అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం ఇచ్చారు. మహిళలకు కూడా గణనీయమైన ప్రాతినిధ్యం కల్పించారు. నబీన్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి దాదాపు ఆరు నెలల తర్వాత కొత్త టీమ్‌ను ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ కార్యదర్శులుగా 16మందికి అవకాశం కల్పించగా, పురందేశ్వరి సహా 13మంది ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. అయితే ఈ టీమ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరికి చోటుదక్కగా, తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా ప్రాతినిధ్యం లభించలేదు. జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు)గా బీఎల్ సంతోష్ తన పదవిలోనే కొనసాగనున్నారు. అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, గజేంద్ర పటేల్, సతీశ్ పూనియా, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాకు జాతీయ ప్రధాన కార్యదర్శులుగా కీల బాధ్యతలు

మిగతా 12లో..

# అంతా నేనే..

## ఎమ్మెల్యే ఇస్ బాస్..!?



- పేరు మారింది.. పెత్తనం మారదా..?
- గత పాలనలో ఎమ్మెల్యేలదే హవా..
- మార్పు ఎక్కడ?.. ఈ పాలనలోనూ అదే పరిస్థితి!
- ‘భజన’కు ప్రాధాన్యత.. కష్టపడిన వారికి నిరాశ..?
- ఇన్నేళ్ళుగా పార్టీ జెండాని మోసిన వారెక్కడ..?
- నిర్వీర్యమైన ద్వితీయ శ్రేణి నాయకత్వం!?
- నాయకులు, కార్యకర్తలు, అధికారుల్లో ఆందోళన
- బదిలీల భయంతో బిక్కుబిక్కున అధికారులు
- సంక్షేమ పథకాల అమలుపై రాజకీయ పెత్తనం!
- క్షేత్రస్థాయిలో సర్వత్రా నెలకొన్న అసంతృప్తి!
- పాలనలో మచ్చు కైనా కనిపించని మార్పు
- బారికేడ్లు తొలగించడమేనా ప్రజా పాలన అంటే..?
- పాలకుల, పాలనా సంస్కృతి మారేదెప్పుడు?

**తెలంగాణలో పాలన మారింది. ప్రభుత్వం మారింది. పార్టీ మారింది. కానీ క్షేత్రస్థాయిలో అధికార వ్యవస్థ, రాజకీయ నాయకత్వం మధ్య సంబంధాల్లో మాత్రం ఆశించిన మార్పు కనిపించడం లేదని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత పాలనలో ఎమ్మెల్యేలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఏర్పడిన పరిస్థితులపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం కూడా కొన్ని నియోజకవర్గాల్లో అదే తరహా రాజకీయ సంస్కృతి కొనసాగుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.**

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 17, ప్రజాజ్యోతి: 2023లో అధికార మార్పుకు అనేక కారణాలున్నప్పటికీ, అప్పటి పాలనలో ఎమ్మెల్యే కేంద్రంగా అధికార కేంద్రీకరణ, ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ప్రాధాన్యత తగ్గడం, అధికారులపై రాజకీయ ఒత్తిడి వంటి అంశాలు కూడా ప్రజల్లో చర్చకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**నాటి పాలనలో ‘ఎమ్మెల్యే చుట్టూ’ వ్యవస్థ..**

బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు విస్తృత అధికారాలు, ప్రాధాన్యత లభించిందనే విమర్శలు అప్పట్లో బలంగా వినిపించాయి. అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లు, అభివృద్ధి పనులు, నామినేటెడ్ పదవులు తదితర అంశాల్లో ఎమ్మెల్యేల ప్రభావం పెరిగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకుంటేనే పనులు సులభమవుతాయనే భావన క్షేత్రస్థాయిలో ఏర్పడిందని పలువురు నాయకులు, కార్యకర్తలు అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చుట్టూ ఒక వర్గం బలపడగా, పార్టీ కోసం కష్టపడిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు క్రమంగా వెనుకబడిపోయారనే అసంతృప్తి కూడా వ్యక్తమైంది.

**ప్రభుత్వం మారినా...**
**అధికారుల భయం పోయిందా..?**

ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ ముఖ్యంగా పోలీస్ శాఖలో బదిలీలు, పోస్టింగ్‌ల విషయంలో రాజకీయ జోక్యం పెరిగిందనే

మిగతా 12లో..




# కార్పొరేట్‌కు ధీటుగా ఆస్పత్రులు

## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

- విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది
- ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం
- గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు
- వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం
- కార్పోరేట్ స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ
- సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- సనత్‌నగర్ టిమ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

**బీఆర్ఎస్ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా తయారై హడావుడి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభిస్తామనేలోపే ఇక్కడికి వచ్చి హడావుడి చేస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చి టిమ్స్‌ను పరిశీలించి ఇది వాళ్లే కట్టామంటున్నారన్నారు. ఈ సందర్భంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తీరుపై సీఎం ఛలోక్తులు విసిరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు చేసే డాక్టర్లకు ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు. పేదలకు విశ్వాసం కలిగిసస్తే మన జన్మసార్థకం అయినట్లేనన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, సాంకేతిక నైపుణ్యం అందిస్తే వాళ్లే బతుకుతారు. ఎవరూ ఇష్టంతో సంక్షేమ పథకాలు తీసుకోరు, కష్టం వస్తేనే తీసుకుంటారన్నారు. ప్రజలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా విధానాలు అమలు చేస్తే సంక్షేమ పథకాలు కోరుకోరన్నారు.**



హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత

మిగతా 12లో..

## అశోక్ ధామ్ ఆలయం వద్ద తొక్కిసలాట

- ఏడుగురు మహిళా భక్తులు మృతి
- తొక్కిసలాటలో అనేక మందికి గాయాలు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



లఖిసరాయ్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): బిహార్ లఖిసరాయ్ జిల్లాలోని అశోక్ ధామ్ ఆలయం వద్ద తొక్కిసలాట జరగ్గా, ఏడుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో ఆలయ ప్రాంగణంలో తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శ్రావణ మాసం మూడో సోమవారం (ఉత్తరాది లెక్కల ప్రకారం) కావడంతో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. జలాభిషేకం

మిగతా 2లో..

## తెలంగాణలో సర్ జాబితా విడుదల

- 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు స్వీకరణ
- 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తింపు
- సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు
- 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల



హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది

మిగతా 2లో..

## 22ఎ భూములపై ఆందోళన వద్దు

- అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది
- అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం
- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం
- టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి
- ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి వివరణ




హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

మిగతా 2లో..

## కళ్యాణలక్ష్మిని నిషేధించే కుట్ర

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఎసరు
- ఇచ్చిన హామీలపై నోరుమెదపని ప్రభుత్వం
- మండిపడ్డ మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి
- భూపాల్లపలిలో మాజీ ఎమ్మెల్యే ధర్నా

నిజామాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు

మిగతా 2లో..



# సంపాదకీయం

## సోలార్ పవర్‌లో స్వయం సమృద్ధి సాధించాలి!

దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, విదేశాలపై ఆధారపడడం మానుకోవాలని ప్రధాని మోడీ ఎర్రకోట్ నుంచి ఇచ్చిన సందేశం ఆలోచింపచేసేదిగా ఉంది. అయితే దేశాన్ని స్వయం సమృద్ధిగా నిలపాల్సిన బాధ్యత పాలకులదే. ముఖ్యంగా ఇంధన, ఆహార రంగాల్లో మనం మరింత బలం కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా కలిగిన భారత్ తన ఇంధన అసవరాల కోసం విదేశాలపై ఎక్కువగా ఆధారపడు తోంది. 88.5 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోంది. సహజవాయువు, పెట్రోలియం ఇలా అన్నింటికి గల్ఫ్, రష్యా, అమెరికా వంటి దేశాలే దిక్కు. అంతర్జాతీయ పరిణామాలకు భారత ఇంధన భద్రత ఒడిదొడు కులకు లోనవుతోంది. ఇటీవల హోర్ముజ్ జలసంధి, ఇరాన్ అమెరికా యుద్ధం వల్ల భారత్ లో ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఎక్కువ దిగుమతుల వల్ల విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఒక్క యుద్ధం వస్తే ఎంతగా ఒడిదుడుకులకు లోనవుతాం. అందువల్ల సహజ వనరులను అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. విదేశాల నుంచి అదేపనిగా అవసరం ఉన్నా లేకున్నా దిగుమతలును చేసుకోవడం వల్ల దేశీయంగా ధరలు పరుగులు పెడుతున్నాయి. ఈ దుస్థితి నుంచి మనం బయటపడాలి. ముఖ్యంగా ఉప్పులు, పప్పులు, నూనెలపై ఆంక్షలు విధించుకోవాలి. దేశీయంగా ఆహార ఉత్పత్తులను పెంచుకోవాలి. సేంద్రియ వ్యవసాయం తప్పనిసరి చేయాలి. ఇకపోతే గ్యాస్, పెట్ర తదితర ఉత్పత్తులపైనా అన్వేషణ సాగాలి. మన సముద్ర భాగాల్లోనే గ్యాస్ లేదా పెట్రోలియం నిల్వలు వెలుగులోకి వస్తే భారతదేశానికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధాని మోడీ కూడా సముద్ర మథనం గురించి చెప్పారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగిస్తూ.. సముద్ర మంథన్ ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. భారత జలాల్లో సముద్ర అడుగు భాగాల్లో ఇంధన వనరుల కోసం అన్వేషన కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల్ని వెల్లడించారు. భారత్ తన ఇంధన అవసరాల్లో మెజారిటీ దిగుమతులపై ఆధారపడు తోంది. అయితే, గతంలో భారత్‌లో ఆఫ్‌షోర్ అన్వేషణకు సంబంధించిన ప్రాంతాల్లో దాదాపు 99 శాతం ప్రాంతాన్ని గతంలో 'నో-గో' జోన్‌లుగా ప్రకటించినట్లు, ఇప్పుడు వాటిలో చాలా ప్రాంతాలను అన్వేషణ కోసం తెరిచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల గ్యాస్, పెట్రోలియం వంటి ఇంధనాన్ని గుర్తించే పక్రియ మరింత వేగవంతం కానుంది. భారత్ ఇంధన నిల్వల్ని అన్వేషించేందుకు 'సముద్ర మంథన్' అనే నేషనల్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ఎ÷-లోరేషన్ స్కీమ్ ప్రకటించింది. భారతదేశ సముద్ర తీర ప్రాంతాల్లోని బేసిన్లలో చమురు, సహజ వాయువు నిల్వలను గుర్తించి భవిష్యత్తులో ఉత్పత్తి పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 2026 జూలై 31న కేంద్ర మంత్రివర్గం ఈ పథకానికి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు రూ.84,084 కోట్ల వ్యయం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సముద్ర అడుగుభాగంలోని భౌగోళిక నిర్మాణాలను గుర్తించేందుకు సిస్మిక్ సర్వేలు, డీప్ సీ, అల్ట్రా డీప్ వాటర్ డ్రిల్లింగ్,సైంటిఫిక్ డ్రిల్లింగ్, సాధారణ ఆఫ్‌షోర్ మౌలిక వసతులు, చమురు-గ్యాస్ తయారీ వంటివి ఉంటాయి. ఈ పథకం ద్వారా 600 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఆయిల్ ఈక్వివలెంట్ హైడ్రోకార్బన్ నిల్వలు దేశానికి సమకూర్చవచ్చని, దేశీయ ఉత్పత్తి పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ ప్రకారం భారత్‌కు తొమ్మిది ఆఫ్‌షోర్ బేసిన్లు ఉన్నాయి. ఇవి మొత్తం సుమారు 17.3 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం నో-గో ఏరియా ప్రాంతాలను 13.67 లక్షల చదరపు కిలోమీటర్ల నుంచి 24,832 చదరపు కిలోమీటర్లకు తగ్గించారు. దీని ద్వారా భారత్‌కు చెందిన 23.6 లక్షల చదరపు కిలోమీటర్ల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్(ఇఇజి)లో సుమారు 99 శాతం ప్రాంతం అన్వేషణకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఏరియాల్లో అన్వేషణ పెరుగుతుంది. అన్వేషణ పెరిగినంత మాత్రాన ఖచ్చితంగా గ్యాస్, పెట్రోలియం ఉంటుదని హామీ ఇవ్వదు. డీప్-సీ ఎక్స్‌ప్లోరేషన్ చాలా ఖరీదైనది, సాంకేతికంగా క్లిష్టమైనది, ఫలితాలు అనిశ్చితంగా ఉండే పక్రియ. అందుకే మెరుగైన భౌగోళిక డేటా, మరిన్ని డ్రిల్లింగ్ కార్యకలాపాలు, కొత్త మౌలిక వసతుల ద్వారా అన్వేషణ నుంచి ఉత్పత్తి దశకు చేరే అవకాశాలను 'సముద్ర మథన్' పెంచే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే భారత ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అదే సమయంలో బయో ఇంధనాలపైనా ప్రయత్నాలు సాగాలి. పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. సోలార్ పవర్ పరిశోధనలు విస్తృతం కావాలి. దీనిలో విజయం సాధిస్తే ఇంధన కొరతను అధిగమించవచ్చు. ఈ దిశగా పరిశోధనలు పెరగాలి. సోలార్ పవర్‌ను చౌకగా ఉత్పత్తి చేసుకునే దశకు చేరుకోవాలి. అప్పుడే మనకు భవిష్యత్ సులువు కాగలదు. అతిగా విదేవాలపై ఆధారపడాల్సిన ఆగత్యం పోతుంది. దీంతో ఇంధన అవసరాలతో పాటు, విద్యుత్ సంక్షోభం కూడా తొలగనుంది.

# తెలంగాణలో సర్ జాబితా విడుదల



మొదటిపేజీ తరువాయి..

ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

# కళ్యాణలక్ష్మిని నిషేధించే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

వినిపించలేక పోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్‌పై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, పింఛన్లను రూ.2000 నుంచి రూ.4 వేలకు పెంచుతామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేకపోయిందని మండిపడ్డారు. వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు, సాధారణ రైతులకు రేవంత్ సర్కార్ తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. రూ.2లక్షల రుణమాఫీ సగం మంది రైతులకు కూడా అందలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా అందిన రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని చెప్పి ఉన్న రూ.10వేలను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఎగ్గొట్టి రైతులను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి,



అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ప్రతిరోజూ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఫోన్ చేయగానే పొలాల వద్దకే ఎరువులు చేరే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో యాప్‌ల పేరుతో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. యూరియా, ఎరువుల కోసం అన్నదాతలు రోడ్లపై నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన నిర్వహణ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిషేధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిషేధించే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మానుకోవాలని అన్నారు. ఆ పథకాలను నిషేధిస్తే పేదింటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నాదని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆడబిడ్డలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 22ఎ భూములపై ఆందోళన వద్దు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్



18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ అభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ

మొదటిపేజీ తరువాయి..

ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల పక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణాకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఒమన్ జోక్యం చేసుకుంటే ఊరుకోబోం

మొదటిపేజీ తరువాయి..

జలసంధి నియంత్రణ విషయంలో ఇరాన్‌తో కలిసి అడుగులు వేయవద్దని ఒమన్‌ను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అమెరికా వైఖరికి విరుద్ధంగా ఒమన్ మధ్యలో జోక్యం చేసుకుంటే 'వారిపై బాంబుల వర్షం కురిపించి నాశనం చేస్తాం' అని ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధితో జరిగిన ఫోన్ కాల్‌లో ట్రంప్- పశ్చిమాసియా ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. జూన్‌లో కుదిరిన 60 రోజుల అవగాహన ఒప్పందం గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని నివారించాలంటే ఇరాన్ వెంటనే తెల్ల జెండా ఎగరేసి లొంగిపోవాలని ట్రంప్ మరోసారి ఉద్ఘాటించారు. అయితే దీనికి సంబంధించి తనకు ఎలాంటి నిర్దిష్ట గడువు లేదని స్పష్టం చేశారు. 'ఈ విషయంపై నేనేం తొందర పడటం లేదు' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రభుత్వంపై ఆర్థికంగా తీవ్ర ఒత్తిడి పెంచేందుకు అమెరికా నౌకాదళం అమలు చేస్తున్నటువంటి జల దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ నాయకులు 'మంచి పోకర్ ఆటగాళ్లు' అయినప్పటికీ, అమెరికా నావల్ బ్లాకేడ్ కారణంగా ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంకా నవంబరులో జరగబోయే అమెరికా మధ్యంతర ఎన్నికలకు తన నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.మరోవైపు పశ్చిమాసియాలో అమెరికా ఆయుధ నిల్వలు తగ్గిపోయాయన్న వార్తల్ని ట్రంప్ తోసిపుచ్చారు. ' మా మొత్తం ఆయుధ నిల్వల్లో ఇప్పటి వరకు మేం ఉపయోగించింది చాలా తక్కువ' అని బదులిచ్చారు. అయితే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు వైమానిక రక్షణ వ్యవస్థలతో సహా ఎన్నో అధునాతన ఆయుధాల్ని ఇవ్వడం వల్ల ఈ ప్రాంతంలో కొన్ని ఆధునిక వ్యవస్థల్లో లోటు ఏర్పడిందని ట్రంప్ వివరించారు. అయినప్పటికీ తమ వద్ద ఇప్పటికీ తగినంత ఆయుధ సంపత్తి ఉందని సమర్థించుకున్నారు. ఇక్కడ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం- హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలకు పూర్తి భద్రత కల్పించేందుకు ఇరాన్, ఒమన్ దేశాలు చర్చలు కొనసాగించడమే. వారాల తరబడి జరిగిన చర్చల అనంతరం రెండు దేశాలు ఒక జాయింట్ షిప్పింగ్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. అమెరికా- ఇరాన్ అవగాహన ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిలో సురక్షిత కొత్త నావిగేషన్ విధానాన్ని రూపొందించే బాధ్యతను ఇరాన్, మస్కట్‌లకు అప్పగించడంతోనే ఈ చర్చలు ప్రారంభమయ్యాయి. తమ ప్రయోజనాల్ని దెబ్బతీస్తుందేమోనని ఒమన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎన్‌టీఏ తప్పులకు విద్యార్థుల మూల్యం

## సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం

## మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లీష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లీష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ-నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా? అని రాహుల్ గాంధీ సందేహం వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఎన్‌టీఏ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారాయన. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్‌టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న ప్రతి విద్యార్థికి చెబుతున్నా.. మీరు సమస్య కాదు. పరీక్షను నిర్వహించలేని వ్యవస్థను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్మించింది. ఆ వ్యవస్థ చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులనే బాధ్యులుగా చేస్తోంది. మీ విలువైన సంవత్సరాలు వృథా అవుతున్నాయి. దీనిపై మోదీ సమాధానం చెప్పే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఉప్పల్ పరిధిలో మెడికో ఆత్మహత్య

## యువకుడి మృతితో కటుఉంబంలో విషాదం

హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కె. భరద్వాజ్ రెడ్డి (18) అనే మెడికో నిర్మాణంలో ఉన్న ఒక భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెడికో బలవన్మరణానికి గురికావడంతో ఆయన కుటుంబంలో, ఉస్మానియా మెడికల్ కాలేజీలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. భరద్వాజ్ రెడ్డి తెల్లవారుజామున 3:20 గంటల ప్రాంతం నుంచి కనిపించకుండా పోయాడు. అతను ఇంట్లో కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్నేహితులు , బంధువులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికినా అతని ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదనకు గురయ్యారు. ఉదయం 8:30 గంటల సమయంలో స్థానికులు డయల్-100కు సమాచారం అందించడంతో ఉప్పల్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం కింద తీవ్ర గాయాలతో పడి ఉన్న భరద్వాజ్ రెడ్డి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కళ్యాణ, షాదీముబారక్ కొనసాగుతుంది

## గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు

## అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి

## దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం

## ధర్నాలు చేసే వారు పథకంలో తప్పిదాలపై మాట్లాడాలి

## మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం, వాకిటి శ్రీహరి

హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మీ పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు

అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం. వాళ్లు చేసిన అప్పులు.. దానిని తొలగించడానికి నిధుల సకాలంలో విడుదల చేయడానికి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు.. పేద ల పిల్లల వివాహాలకు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం బాసటగా ఉండాలని ప్రభుత్వం భావిస్తుంది. 12 తారీకు స్టే విధించింది.. వచ్చే నెల 9 వరకు అవకాశం ఉన్నప్పటికీ అప్పటి వరకు వెయిట్ చేయకుండా కోర్టులో స్టే తొలగించడానికి ముందుకు పోయాం.. రోడ్ల మీద నిరసనలు చేస్తున్న నాయకులకు చెప్తున్న మీరు చేసిన జీవోల వల్లే పథకానికి ఈ పరిస్థితి వచ్చింది. అయినా మేము కొనసాగిస్తున్నాం అన్నారు.

బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ,మంత్రులు ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు , ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ,బలహీన వర్గాల నాయకులు ,కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మొన్ననే ట్యాంక్ బండ్ పక్కన సామాజిక ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయ్ పూలే విగ్రహావిష్కరణ చేసుకున్నామని మంత్రి వివరించారు.



# అశోక్ ధామ్ ఆలయం వద్ద తొక్కిసలాట

చేయడానికి సుమారు 50,000 మంది భక్తులు తరలివచ్చినట్లు తెలుస్తోంది. అదే సమయంలో తొక్కిసలాట జరిగింది. అయితే తొక్కిసలాట అనంతరం భక్తులు ఒక్కసారిగా అరుస్తూ పరిగెత్తారు. ఈ క్రమంలో చాలా మంది భక్తులు ఒకరిపై ఒకరు పడి నలిగిపోయారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పరిపాలనా బృందం సహాయక చర్యలు చేపట్టింది. ప్రమాదంలో గాయపడిన వారందరిని వెంటనే స్థానిక ఆస్పత్రుల్లో చేర్పించారు. అదే సమయంలో మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులంతా మహిళలనే తెలుస్తోంది. మృతులను మధుబాలా దేవి (బరాహియా), మన్మలా దేవి (బరాహియా), రింకూ దేవి (సఫియా సరాయ్ ముంగేర్), హేమలతా దేవి (ప్రతాప్ హుల్‌సీ)గా గుర్తించారు. గాయపడిన వారిలో మౌసం కుమారి (లక్ష్మీపుర్), ముస్కాన్ కుమారి (విద్యాపీఠ్ చౌక్), మమతా దేవి (చనానియా, లఖిసరాయ్), విమలా దేవి (మొకామా), బభాహూస్నాగామా లఖిసరాయ్), శివాని కుమారి (ఫరీదాబాద్, లఖిసరాయ్), కబిలా దేవి (బిహార్) తదితరులు ఉన్నారు.అశోక్ ధామ్ స్టేషన్ నుంచి ఆలయానికి వెళ్లే రహదారిపై ఉదయం 6:30 గంటలకు ఆ ఘటన జరిగిందని డీఎం శైలేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం భక్తులు జలాభిషేకం కోసం ఆలయానికి చేరుకున్నారని చెప్పారు.

## పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**నేరడిగొండ ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్డు సమీపంలోని శివాలయం లోని పుట్ట వద్ద స్థానిక శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పుట్టలో పాలు పోసి, ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని భారీ ర్యాలీ

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత



**జన్నారం, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) :** కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ పథకాలను కొనసాగించాలని సోమవారం జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడానికి నిరసిస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ బక్కయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద ఆడపడుచుల వివాహానికి సహాయం అందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించిందని అన్నారు.అటువంటి అటువంటి పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని నిర్వీర్యం చేసే విధంగా వివరిస్తుందని అన్నారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సులభ జనార్ధన్,జాడి గంగాధర్,ఫజల్ ఖాన్, బోర్లకుంట ప్రభుదాస్, భరత్ కుమార్, విజయ్ ధర్మ, శ్రీనివాస్ గౌడ్, మున్వర్ అలీ ఖాన్,బాణావత్ రాములు నాయక్, బందెల సాగర్, రాకేష్, సాయి కిరణ్

## నానో యూరియా, డిఏపిపై రైతులకు అవగాహన

**జన్నారం, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో సోమవారం రోజున నానో యూరియా డిఏపి వాడకం వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి వీరన్న అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వీరన్న రైతులకు నానో యూరియా,డీఎపి వినియోగ విధానం, పంటలలో



నత్రజని,భాస్వరం వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ యూరియా వినియోగాన్ని సమర్ధవంతంగా తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నానో యూరియా, డి ఏ పి నీ పంట అవసరాన్ని బట్టి సిఫార్సు చేసిన మోతాదులో ఆకులపై పిచికారీ చేయడం ద్వారా మొక్కలకు నత్రజని,భాస్వరం అందించవచ్చని వివరించారు. నానో యూరియాను శాస్త్రీయ పద్ధతిలో, వ్యవసాయ శాఖ సూచనల మేరకు వినియోగించాలని రైతులకు సూచించారు.అలాగే సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపు మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియా, డి ఏ పి వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి పంట ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న,ాజుూ దివ్య,గ్రోమోర్ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**జన్నారం, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రోజున నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.నాగుల పంచమి సందర్భంగా సమీపంలోని నాగుల పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కిటకిటలాడిన దేవాలయాలు ఘనంగా నాగపంచమి

### పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న వేలాది మంది భక్తులు









**ఖానాపూర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి పర్వదినం సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలో భక్తులతో ఆలయాలు కిటకిట లాడాయి నాగపంచమి సోమవారం రావడంతో మరింత పండగకు విశిష్టత తోడైంది నాగ దోషాలు తొలగడానికి నాగుల పంచమి సందర్భంగా పుట్టల్లో పాలు పోయడం సాంప్రదాయం కాగా సోమవారం రావడంతో ఉపవాసాలు ఉండే శివపార్వతులను కొలిచేవారంగా కొలవడంతోపాటు శివుడే నాగపామును మెడలో ధరించిన సందర్భంగా ఈ పంచమి తోడై శివాలయాల్లో సైతం భక్తుల తాకిడి పోటెత్తింది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో మంగళ హారతులతో నాగదేవతకు ఇష్టమైన ఆహారంగా జొన్న పేలాలు , పాలు పండ్లు తో పాటు ప్రత్యేక నైవేద్యంగా పాశం సిరా వంటకాలు చేసుకొని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు అగర్బత్తిలతో పాటు కర్పూర హార తులిచ్చి కుటుంబంలో దోషాలు తొలగి సుఖశాంతులు కలగాలని పుట్టచుట్టు ప్రదర్శనలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

"అడవుల్లో ఆధ్యాత్మిక శోభ సందడిగా పుట్ట ప్రాంతాలు"

ఆడపడుచుల ఇష్టమైన నాగ పంచమి సందర్భంగా నిర్మల్ జిల్లాలోని గ్రామ గ్రామాలతో పాటు పట్టణాల్లో మండల కేంద్రాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఖానాపూర్ పట్టణంలోని శివ సాయి జంగల్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని కలప అటవీ కేంద్రంలో పుట్టలో పాలు అలాగే కొమరం భీమ్ చౌరస్తా పంచముఖ హనుమాన్ దేవాలయ శ్రీరామ్ నగర్ లోని పంట పొలాల్లోని పుట్ట దిలావర్పూర్ శివారులో గల పెద్దయ్య చిన్నయ్య గుట్ట ప్రాంతంలోని పుట్ట ఇటు శివాలయ ప్రాంతంలో అడవి ప్రాంతంలోని పుట్ట మస్కాపూర్ శివారులోని గంగాయిపేట శివారులోని రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో గల పుట్ట తొ పాటు సుర్జాపూర్ మస్కాపూర్ బాదనకుర్తి మేడం పల్లి ఇలా అడవి ప్రాంతాల్లో గల పుట్టలని ప్రత్యేక పూజలతో పసుపు కుంకుమలతో నవేద్యాలతో కర్పూరం వెలుగులతో కలకలలాడాయి తొలి ఏకాదశి ఆషాడ మాసంలో ప్రారంభమైన పండగలు శ్రావణమాసం నుండి కార్తిక మాసం వరకు హైందవ సాంప్రదాయంలో వరుసగా దీపాలి వరకు ఆధ్యాత్మిక శోభ భక్తి భావనలు నెలకొ కొలుపుతాయి ప్రకృతితో పాటు పశుపక్షాదులను క్రూర జంతువులను సైతం దేవతల వాహనాలుగా పూజించే ఏకైక మతం హిందూ మతం కాగా ఇలాంటి ధోరణలోనే పొలిమేర పోచమ్మ మైసమ్మలతో పాటు ఆంజనేయులు నుండి విష్ణు శివ ఇలా ముక్కోటి దేవతలను పూజించే సనాతన హైందవ సాంప్రదాయం అనాదిగా కొనసాగుతుంది.

# వట్టివాగు నీళ్ల కోసం కదం తొక్కిన రైతులు







- వట్టివాగు నీళ్లు విడుదల చేయాలి: రైతుల ధర్నా
- రైతుల ధర్నాకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి మద్దతు

**ఆసిఫాబాద్ ఆగష్టు 17 ప్రజా జ్యోతి :** వట్టివాగు ప్రాజెక్టు నుంచి వరి పంటలకు సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వట్టివాగు నీటిపై ఆధారపడి సాగు చేస్తున్న పంటలకు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ధర్నాకు ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి మద్దతు తెలిపారు. ధర్నా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే రైతులతో కలిసి నినాదాలు చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటను కాపాడుకోవడానికి సాగునీరు ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వట్టివాగు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ధర్నాలో ఆసిఫాబాద్ ప్రాంత రైతులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వట్టివాగు నీటిని విడుదల చేసి తమ పంటలను కాపాడాలని రైతులు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రహదారులు పశువుల పాకలేనా?





**మంచిర్యాలరూరల్ ఆగష్టు 17(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాల,వేంపల్లి తదితర ప్రాంతాల్లో రహదారులపై పశువుల సంచారం తీవ్ర సమస్యగా మారింది.వాహనాలు వెళ్లాల్సిన ప్రధాన రహదారులు పశువుల అడ్డాలుగా మారుతున్నా, కార్పొరేషన్ అధికారులు మాత్రం హెచ్చరికలకే పరిమితమవుతున్నారనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.పశువులను రోడ్లపై వదలొద్దని అధికారులు స్పష్టంగా హెచ్చరిస్తున్నప్పటికీ, కొందరు యజమానులు వాటిని పట్టించుకోకుండా రహదారులపైనే వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకునే అధికారం ఉన్నప్పటికీ..ఆ అధికారం అమలులో ఎందుకు కనిపించడం లేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

**- ప్రాణం పోతే ఎవరిది బాధ్యత?**

ప్రధాన రహదారులపై పశువులు ఒక్కసారిగా అడ్డుగా రావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో పశువులు సరిగా కనిపించకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరుగుతోంది.ఒకవేళ పశువులను తప్పించుకునే క్రమంలో వాహనదారుడు అదుపుతప్పి ప్రాణాలు కోల్పోతే..బాధ్యత ఎవరిది?పశువులను రోడ్డుపై వదిలిన యజమానిదా?చర్యలు తీసుకోని అధికారులదా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**-హెచ్చరికలు పరిమితం! కఠిన చర్యలకు వెనుకడుగు**

రోడ్లపై పశువులను వదిలే యజమానులను గుర్తించి భారీ జరిమానాలు విధించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. పశువులను వెంటనే పట్టుకుని గోశాలలకు తరలించడంతో పాటు, నిబంధనలు పదేపదే ఉల్లంఘించే యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ ఆగష్టు 17, ప్రజా జ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కేంద్రం లోని జనకాపూర్ కు చెందిన సొన్నాయిల మానస తనకు దివ్యాంగుల పింఛను ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అంకుషాపూర్ కు చెందిన సోగాల కోమల్ తనకు జనకాపూర్ శివారులో గల పట్టా భూమిని కొలతలు నిర్వహించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం పర్సానంబాల గ్రామానికి చెందిన దుర్గం హనుమంతు తాను సాగు చేస్తున్న భూమికి పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కాంపెల్లి రవీందర్ తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఎస్. భాస్కర్ రావు తనకు దహేగాం మండలం లగ్గాం గ్రామ శివారులో గల భూములకు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

ఆసిఫాబాద్ మండలం రహపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పి. శ్రీనివాస్ తాను సర్పంచ్ గా పనిచేసిన కాలం పెండింగ్ బిల్లులను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామానికి చెందిన సయ్యద్ జుబేర్ తనకు దివ్యంగా పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి నిర్వహించడం జరుగుతుందని, అర్జీదరులు తమ సమస్యలపై మండల స్థాయిలో దరఖాస్తు చేసినట్లయితే అక్కడే పరిష్కరించడం జరుగుతుందని, అక్కడ పరిష్కారం కానట్లయితే జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జ్జదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## శ్రావణ శోభ శ్రీ గురుదేవ సేవాశ్రమంలో వెలిగిన అఖండ జ్యోతి



**నేరడిగొండ, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో ఉన్న శ్రీ గురుదేవ సేవాశ్రమంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించి, అఖండ జ్యోతిని వెలిగించారు. ఆశ్రమ భక్తులు ఎంతో నియమనిష్టలతో, ఉపవాస దీక్షలు చేపట్టి ఈ అఖండ జ్యోతిని వెలిగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అఖండ జ్యోతి వరుసగా 41 రోజుల పాటు నిరంతరాయంగా వెలుగుతుందని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఆశ్రమంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 41 రోజుల దీక్ష పూర్తయిన తర్వాత ఆఖరి రోజున గ్రామంలోని వీధి వీధుల గుండా బాజాభజంత్రులతో శోభా యాత్ర నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అఖండ జ్యోతి ఉత్సవాన్ని సంపూర్ణం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, ఆశ్రమ సభ్యులు వొర్స భూమన్న, భూతి నారాయణ, ఆర్. శ్రీనివాస్, పి.వి. రమణ, పి.బాపు, వి.ఎన్. రాజేశ్వర్,వి. నరేందర్,సుంకరి రాములు, వి.నరేందర్, దూర్కి మురళి గౌడ్, పి.రాములు,ఆడెపు పెద్ద మల్లేష్,ఆర్. సునీత, దేవేందర్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో ప్రజావాణి పాల్గొన్న వివిధ శాఖల అధికారులు





**ఖానాపూర్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రాల్లో నిర్వహించాలన్న ఆదేశాలతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాథోడ్ రాధా ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు పోలీస్, ఎక్సైజ్, ఫైరింగ్ పోలీస్ శాఖల అధికారులు సైతం పాల్గొన్నారు ఇందులో వివిధ ఫిర్యాదులు స్వీకరించి రిసీట్లను అందజేశారు పరిశీలించిన అనంతరం శాఖల వారిగా కేటాయించి సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీవో రాదా అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుజాత రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పంచాయితీ వ్యవసాయ ఆర్ అండ్ బి ఐకెపి విద్య వైద్య శాఖలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు





**సోనాల, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో సోమవారం రోజు నాగుల పంచమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ, సంప్రదాయబద్ధంగా సాగాయి. శ్రావణ మాసం శుక్ల పక్ష పంచమి తిథిని పురస్కరించుకుని భక్తులు నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే పాముల పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది.

**పుట్టల వద్ద ప్రత్యేక పూజలు :** మహిళలు, చిన్నపిల్లలు సమీపంలోని పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలకు పసుపు, కుంకుమలు అద్ది, పువ్వులతో అలంకరించి దీపారాధన చేశారు. నాగదేవతకు పాలు, నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. పలు ప్రాంతాల్లో పుట్టలకు నూలు దారాలు చుట్టి భక్తిప్రపత్తులు చాటుకున్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ మృతురాలు కుటుంబానికి సహాయం



**జన్నారం, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని కవ్వాల్ గ్రామానికి చెందిన స్రవంతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి పీసీఆర్ (పూర్ణచంద్రావు) పౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మున్వర్ అలీఖాన్, నల్ల తీగల విష్ణు, సాయికుమార్, బినవేని రాహుల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ – పంట మార్పిడితో రైతులకు మేలు

గద్వాల ఆగస్టు 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.వరి,పత్తి వంటి సంప్రదాయ పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం వల్ల నేల సారవంతంగా ఉండటంతో పాటు రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లోనూ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదన్న వాతావరణ శాఖ సూచనల మేరకు రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తున్నట్లు తెలిపారు.జనాభా గణనలో భాగంగా జిల్లా స్థాయి సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన సమాచారాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో నిర్దేశిత గడువులోగా ఓటర్ల అభ్యంతరాలను స్వీకరించి,తప్పులు లేని సమగ్ర, పారదర్శకమైన తుది ఓటరు జాబితాను రూపొందించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.చికున్‌గున్యా,డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,గ్రామాలు,పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.పీహెచ్‌సీలతో పాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులను వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తరచూ సందర్శించి,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు,రెసిడెన్షియల్ పాఠశాలలను సంబంధిత అధికారులు తరచూ సందర్శించాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణిలో అందిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 41 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ,వివిధ శాఖలకు సంబంధించి సీఎం ప్రజావాణికి ఇప్పటివరకు జిల్లా నుంచి 244 దరఖాస్తులు అందగా, వాటిలో ఇంకా 57 ఆర్జీలు పరిష్కరించాల్సి ఉందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఆర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నందున సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై,తమ శాఖల పరిధిలో అందిన ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని,విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి): ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి, ఆ సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో



అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదులను పరిష్కరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత శాఖకు పంపాలని సూచించారు. పరిష్కరించలేని అంశాలపై కారణాలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను కూడా సత్వరం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలో 45 దరఖాస్తులు, ఆర్డీవో కార్యాలయ ప్రజావాణిలో 5 దరఖాస్తులు అందాయి. జెడ్పీ సీఈవో యాదయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి: షి టీమ్ పోలీసులు

నర్వ ఆగస్టు 17 ప్రజా జ్యోతి: నారాయణపేట జిల్లా నర్వ: మండల కేంద్ర కస్తూరిబా బాలికల వసతి గృహం, పాఠశాలలో విద్యార్థులకు సోమవారం షీ టీం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు కవిత, చెనప్ప లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళు గా, సొంతంగా ఉండి





అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని , గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై–ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్... ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు, జ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్వ ప్రజావాణి కి ఒక్క ఫిర్యాదు

నర్వ ఆగస్టు 17 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్వ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగంలో ఒక్క దరఖాస్తు మాత్రమే వచ్చిందని ఎంపీడీవో శ్రీనివాసులు. తెలిపారు, గ్రామాలలోని ప్రజలు వివిధ సమస్య ల పరిష్కారానికై జిల్లా కేంద్రానికి ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి వెళ్లి ఇబ్బందులు పడకుండా మండల ప్రజలకు ఆయా మండల కేంద్రంలోనే ప్రతి సోమవారం ప్రజావాణి చాంబర్లో ఏర్పాటు చేశారు, తమ సమస్యలను ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకొని దరఖాస్తులు ఇవ్వాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు, ఈ సమావేశంలో ఆ శాఖల అధికారులు అందరూ కూడా హాజరవుతున్నట్లు తెలిపారు



## తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత

### మినుములు, వేరుశెనగ, మొక్కజొన్న, ఆముదం సాగు చేయాలి

### నీటి కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలు

### అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి): జిల్లాలో నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు



మినుములు, వేరుశెనగ, మొక్కజొన్న, ఆముదం వంటి ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ సూచించారు. సోమవారం తన ఛాంబర్‌లో జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులుతో కలిసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి వనరులను ఆదా చేయడంతో పాటు రైతులకు పంట నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవచ్చన్నారు. కంది–మినుములు, ఆముదం–మినుములు, మొక్కజొన్న–మినుములు వంటి అంతర పంటల సాగును రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, నీటి లభ్యత, నేల పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. రానున్న నీటి కొరత పరిస్థితులను అంచనా వేసుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్, డీఎల్‌పీవో రఘునాథ్, హౌసింగ్ పీడీ విఠోబా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ప్రజావాణిలో 93 ఫిర్యాదుల స్వీకరణ–

మహబూబ్‌నగర్, ఆగస్టు 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను క్షుణ్ణంగా





పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలపై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణిలో మొత్తం 93 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పరిష్కరించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**వ్యసన ముక్త్ భారత్ కోసం అధికారులతో బ్రహ్మకుమారీల ప్రతిజ్ఞ:**

ప్రజావాణి కార్యక్రమం అనంతరం బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వ్యసన ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీల ప్రతినిధులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో ప్రతిజ్ఞ చేయించాలనే లక్ష్యంతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుంచి 20వ తేదీ వరకు దాది ప్రకాశ్‌మణి స్మారకార్థం రక్తదాన శిబిరాలు, వ్యసన విముక్తి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మద్యం, పొగాకు, మాదకద్రవ్యాలతో పాటు మొబైల్ ఫోన్, స్క్రీన్ వినియోగం, ప్రతికూల ఆలోచనలు, పనులను వాయిదా వేయడం వంటి అలవాట్లు కూడా వ్యసనాలుగా మారుతున్నాయని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యసన ముక్త్ మహబూబ్‌నగర్, వ్యసన ముక్త్ తెలంగాణ, వ్యసన ముక్త్ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**★సెన్సస్ వివరాలను ఈ నెల 20లోగా అందించాలి: కలెక్టర్":**

అనంతరం జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ స్టేజ్–1 విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తదుపరి దశ సెన్సస్ ప్రక్రియలో భాగంగా జిల్లా సెన్సస్ హ్యాండ్‌బుక్ కోసం అవసరమైన సమాచారాన్ని శాఖల వారీగా నిర్దేశిత ఫార్మాట్‌లో సేకరిస్తున్నట్లు చెప్పారు. 31 సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్లు తమ పరిధిలోని వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఈ నెల 20లోగా జిల్లా ప్రణాళిక శాఖకు పంపించాలని ఆదేశించారు.

సెన్సస్‌కు సంబంధించిన రికార్డులు, ఫైళ్లను భద్రంగా ఉంచాలని, సెన్సస్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి
### ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వడంతో పాటు
### ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్ట్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.చెన్నయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ......, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించిన అనంతరం ఆ సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు





దారునికి తెలియజేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలోకి రాని పక్షంలో, దరఖాస్తును సంబంధిత శాఖకు లేఖ ద్వారా పంపించి, ఆ విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమస్యను నిబంధనల ప్రకారం పరిష్కరించడం సాధ్యం కాకపోతే, ఆ విషయాన్ని స్పష్టంగా ఫిర్యాదుదారునికి తెలియజేయాలని, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. అంతేతప్ప దరఖాస్తులను తమ వద్ద పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు.

ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి కార్యాలయం, నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులకు కూడా అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని 20 మండలాల పరిధిలో తొలిరోజు నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 259 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చిన కోట్యా నాయక్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు అశోక్ కు సన్మానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిగా నూతనంగా నియమితుడైన కటకం అశోక్‌ను మహాదేవపూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పద్మశాలీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని, పద్మశాలి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ని గట్టు స్వామి, జిల్లా జనరల్ సెక్రెటరీ మాచర్ల కిరణ్, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, మహాదేవపూర్ పట్టణ అధ్యక్షుడు పంతకాని రాజు, బేగ్లూర్ గ్రామశాఖ అధ్యక్షుడు దూలం సమ్మయ్య, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షుడు మాచెర్ల సత్తయ్య, అంబట్ పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు పినగాని రమేష్, సూరారం గ్రామశాఖ అధ్యక్షుడు శామాల సమ్మయ్య,పద్మశాలి సంఘం మహిళా నాయకురాలు భాగ్య, పద్మశాలి సంఘము నాయకులు బాల్నే సమ్మయ్య, మాచర్ల అరుణ్, గోరంట్ల రాజు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపాక సోమయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు**



**రాయపర్తి ఆగస్టు 17 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుడకాట్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు రాపాక సోమయ్య ఆనారోగ్యంతో సోమవారం మరణించగా,వారి పార్థివ దేహానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతినీతెలియజేసిన.మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. మండల నాయకులు రాపాక సోమన్న తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికీ గురయ్యారు. ఈ కార్యక్రమంలో.. తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్,టీఎం కృష్ణమాచార్యులు,కుందూరు జైపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, కొండూరు గ్రామ సర్పంచ్ రాయిని యాకయ్య,ఏఎంసీ డైరెక్టర్ ఖజామియా, గిరగని రాజు మరియు గ్రామస్థులు,చిట్యాల వెంకన్న,కోలుకొండ ప్రశాంత్, నాజర్,కత్తి నరేష్, కర్నె యాకయ్య, నాగభూషణం, నిశాంత్రావు, వెంకన్న, అనిల్, కుమార్, సత్తయ్య, సతీష్ సభ్యులు, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వాణి

**- నేటి ప్రజావాణి కార్యక్రమానికి 17 దరఖాస్తులు**

**- ఎంపీడీవో పాక శ్రీనివాస్**




**రాయపర్తి ఆగస్టు 17 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత సేవలను అందించేందుకు మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమానికి నేడు 17 సమస్యల ఫిర్యాదులు అందినట్లు స్థానిక ఎంపీడీవో పాక శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 22 శాఖలకు గాను 17 ఫిర్యాదులు అందాయని వాటిలో రెవెన్యూ కు సంబంధించి 6సమస్యలు, ఎనర్జీకి సంబంధించి 2 , పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమకు సంబంధించి

1 , వ్యవసాయ శాఖ, కోఆపరేటివ్ శాఖ 1, హౌసింగ్ 2, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ 2, ట్రాన్స్పోర్ట్ అండ్ రోడ్స్ బిల్డింగ్స్ 2, ఇరిగేషన్ 1, విద్య శాఖ 1 వాటిని ఆయా శాఖలకు బదిలీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలము లోని 40 గ్రాముల పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 22 శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి.. ఆడబిడ్డలతో ఆటలా..?

**- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ప్రభుత్వ వైఖరి తెలియచేయ్యాలి..**

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 ప్రజాజ్యోతి :** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండలో నిరసన చేపట్టారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేలా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేశామని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలులో జాప్యం చేస్తూ అర్హులైన లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పేదింటి ఆడబిడ్డల సంక్షేమంతో ప్రభుత్వం ఆటలాడటం సరికాదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 420 హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం






**- కళ్యాణ లక్ష్మీ - షాదీ ముబారక్ పథకాలను యధా విధిగా కొనసాగించాలి**

**- తులం బంగారం వెంటనే ఇవ్వాలి**

**నర్సంపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశానుసారం.నర్సంపేట పట్టణంలోనీ అమరవీరుల స్థూపం వద్ద పట్టణ పార్టీ అద్వర్యలో నిరసన తెలియజేసిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.అనంతరం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలోని ఏ ఓ కు వినతి పత్రం అందచేసిన పార్టీ శ్రేణులు.ఒక్క రోజే 8 జీఓల అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీనికి కారణం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2014లో కేసీఆర్ సీఎం అయ్యాక చారిత్రాత్మక స్కీం ఏదైనా ఉంది అంటే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ మాత్రమే కళ్యాణలక్ష్మి పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలకు ఉపయోగపడింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరితంగా వెరిఫికేషన్ చేయాలని కళ్యాణలక్ష్మి పథకాన్ని ఆపింది.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై ఎవరూ కోర్టులో పిటీషన్ వేయలేదు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రద్దుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రను అడ్డుకోవాలి హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు. కళ్యాణ లక్ష్మి అంశంలో హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ కుట్ర చేసింది.తెలంగాణ ఆడబిడ్డలు,వారి కుటుంబాల తరపున బీఆర్ఎస్ కాంగ్రెస్ నిలదీస్తుంది.ఆడబిడ్డల తులం బంగారం అడుగుతున్నందుకే పూర్తిగా కళ్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్ర హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఈ పథకాలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తుంది.కేసీఆర్ హయాంలో సుమారు13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయంఅందింది.ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మితో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినకాంగ్రెస్,అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి దానినే రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుంది.కళ్యాణ లక్ష్మి కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఆడబిడ్డ ఇప్పుడు ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా డిమాండ్ చేస్తుండటంతో, పథకాలు ఇవ్వకుండా తప్పించుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి లెక్కల విద్యాసాగర్ రెడ్డి తక్కలపల్లి రవీందర్ రావు నామాల సత్యనారాయణ నాడెం శాంతి కుమార్ గోనె యువరాజు వేణుముద్దల శ్రీధర్ రెడ్డి నాగిశెట్టి ప్రసాద్ మండల శ్రీనివాస్ శివరాత్రి స్వామి రాయుడు దుశాంత్ రెడ్డి బూస రాజు దొమ్మటి సంతోష్ నవీన్ నాయక్ పెండెం వెంకటేశ్వర్లు పెండెం శివానంద్ రాయిరాకుల సారంగం కడారి కుమార్,తాళ్ల పెల్లి రాంప్రసాద్ కందికొండ శ్రీనివాస్ బీరం నాగిరెడ్డి బండి ప్రవీణ్ చింతల టార్జాన్ మండల కుమార్ నాయిని వేణు చంద్ రావుల సతీష్ మచ్చిక రాజు సంపంగి సాలయ్య మద్దెల సాంబయ్య చుక్క అనిల్ గందె చంద్రమౌళి వేల్పుల శీను వేల్పుల సురేష్ సత్తు అశోక్ గ్యారే శ్రీకాంత్ బిక్షపతి పెండ్యాల ప్రభాకర్ ఇస్లావత్ రాజన్న నాయక్ అంగోత్ సుధాకర్ లాల్, గోవర్ధన్, పూర్ణచందర్ కోళ్ల రమేష్ ఎర్నం మధు గాలి శీను నల్ల రవీందర్ వాసం నాగరాజు, మాదాసి ప్రవీణ్ మంద ప్రసాద్ ఐలయ్య, షేక్ ఇర్ఫాన్ పైసా ప్రవీణ్ తోటకూరి సదానందం పెరుమాండ్ల రవి గుండెబోయిన శివకోటి అడుప రాంబాబు నీరటి రంజిత్ నాడెం నగేష్,నాడెం శీను బండి వేణు రామగొని సుధాకర్ మోతే కళావతి,వాసం కరుణ చింతం విజయ రాణి,ఖాజాబీ, స్వాతి,వడ్లకొండ స్వరూప వార్డు అధ్యక్షులు,మహిళా విభాగం బాధ్యులు,యువజన విభాగం బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి








**- కలెక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం166 దరఖాస్తులు అందగా, రెవె న్యూ 52, జీడబ్ల్యూఎంసీ 26, హౌసింగ్ 12, డీఆర్డీ ఓ 22, ఇతర శాఖలకు 54 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, ప్రాధాన్య తతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టైలరింగ్‌లో నైపుణ్యం ఉన్న నిరుద్యోగులకు కాక తీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఉపాధి అవకా శాలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డీఆర్‌డీఓ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోనూ ప్రజావాణి నిర్వహిస్తున్నందున పెన్షన్ తదితర సమస్యలపై అక్కడ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఆగస్టు 17న దేశవ్యాప్త నిరసనకు బీఎంఎస్ పిలుపు



ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించాలని, బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని కోరింది. గ్రాట్యుటీ పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచాలని డిమాండ్ చేసింది. పోస్టల్ శాఖలోని జీడీఎస్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17,(ప్రజా జ్యోతి) :** కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పిలుపునిచ్చింది. కార్మికుల సామాజిక భద్రత, వేతనాలు, పెన్షన్, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై మొత్తం 18 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 17న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరింది.బీఎంఎస్ ప్రధానంగా ఈఎస్ఐసీ వేతన పరిమితిని రూ.21 వేల నుంచి రూ.42 వేలకు, ఈపీఎస్ కనీస పెన్షన్‌ను రూ.1,000 నుంచి రూ.7,500కు, ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.30 వేలకు పెంచాలని డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా కనీస వేతనాన్ని నెలకు రూ.30 వేలుగా నిర్ణయించాలని కోరింది.బోనస్‌కు సంబంధించిన పరిమితులను పెంచడంతో పాటు, బోనస్ లెక్కింపు కోసం ఉన్న వేతన పరిమితిని రూ.7 వేల నుంచి రూ.18 వేలకు పెంచాలని సూచించింది. అర్హులైన ప్రతి కార్మికుడికి బోనస్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త లేబర్ కోడ్‌లలో కార్మికుల హక్కులకు మరింత రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులను క్రమబద్ధీకరించి మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని బీఎంఎస్ కోరింది. ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సామాజిక భద్రత కల్పించాలని పేర్కొంది.అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించా లని, నైపుణ్య కార్మికులకు ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరింది. స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్, ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్లు, హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించింది. పరిశ్రమలు, ఎస్ఈజెడ్‌లు, పారిశ్రామిక పార్కుల్లో కార్మిక చట్టాలను తప్పని సరిగా అమలు చేయాలని, వేధింపులు, అక్రమ తొలగింపులు, వేతనాల జాప్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేసింది.కార్మికుల హక్కులు, సంక్షేమం, సామాజిక భద్రత కోసం 18 డిమాండ్లపై దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు బీఎంఎస్ తెలిపింది. కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

## ఆడబిడ్డల పథకాలను ఆపొద్దు..

**పరకాలలో బీఆర్ఎస్ రాస్తారోకో..**





**పరకాల ఆగస్టు 17 ప్రజాజ్యోతి :** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పిలుపు మేరకు పరకాల పట్టణంలోని నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలుపై నిర్లక్ష్యం చూపుతూ పేదల ఆశలను వమ్ము చేస్తోందని ఆరోపించారు. పేదింటి ఆడబిడ్డల సంక్షేమంతో ఆటలాడటం సరికాదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి" అని డిమాండ్ చేశారు. పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన లబ్ధిదారులకు బకాయి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని సన్మానించిన గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా కటకం అశోక్ ఎన్నికైన సందర్భంగా సోమవారం నాడు మాడ గెస్ట్ హౌస్‌లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, అంబట్ పల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు, బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

**- ప్రజావాణికి బాటపట్టిన బాధితులు..అర్జీలు స్వీకరించిన రెవెన్యూ, ఎంపీడీఓ అధికారులు**




**సంగెం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** సంగెం మండల కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)లతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని బాధితుల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. భూ సమస్యలు, ధరణి సవరణలు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పనులు మరియు విద్యుత్ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారులకు పంపుతున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గుడిపల్లిలో వివో భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

### ఆరు గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు

దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 17,( ప్రజా జ్యోతి ) :
గుడిపల్లి మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో వివో భవనాల నిర్మాణానికి స్థల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. గ్రామంలోని సర్వే నంబర్ 826 లో మొత్తం రెండు ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిని గుడిపల్లి ఇన్‌చార్జ్ సర్వేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శనివారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.ఈ సర్వే అనంతరం, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నుండి వివో-1 భవన నిర్మాణానికి మూడు గుంటలు, అలాగే వివో-2 భవన నిర్మాణానికి మూడు గుంటలు కలిపి.. మొత్తం ఆరు గుంటల భూమిని అధికారులు కేటాయించారు. ఇందుకు సంబంధించిన లొకేషన్ స్కెచ్, మ్యాప్‌ను ఇన్‌చార్జ్ సర్వేయర్ విజయలక్ష్మి గ్రామ సర్పంచ్ కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డికి అందజేశారు.ఈ భూమి కేటాయింపు మరియు సర్వే కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐలు సత్యరాజు, కొట్టే వెంకట్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ పూర్ణచందర్, విలేజ్ సెక్రటరీ విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ స్థలంలో భవనాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రావణ మాసం తొలి సోమవారం.. రామాలయంలో ప్రత్యేక పూజలు

### భక్తిశ్రద్ధలతో సీతారామచంద్ర స్వామివారికి అభిషేకం



నాగారం ఆగస్టు 17 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో శ్రావణ మాసం తొలి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామివారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన వడ్త్య రమేష్ నాయక్

మల్లేపల్లి, ఆగస్టు 17,(ప్రజాజ్యోతి):
రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తను ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.



కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాక అనిల్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చేయి విరగడంతో ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న వడ్త్య రమేష్ నాయక్ గురువారం పెండ్లిపాకలోని అనిల్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని చికిత్స, కుటుంబ పరిస్థితుల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామ్‌బాబు యాదవ్,శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద పై ప్రజావాణిలో ఫిర్యాదు

చింతలపాలెం, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :
మండల కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన ఉదయ్‌కుమార్, సంజీవరెడ్డి సోమవారం




ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేశారు. కోతుల గుంపులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కోతుల బెడద కారణంగా ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి, వాటి నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట ఆగస్టు 17( ప్రజా జ్యోతి):
రామన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల



వెంకన్న జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యక్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యబత్తుల వెంకటేశమును శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర

### హైకోర్టు తీర్పును సాకుగా చూపి పథకాలను ఎత్తివేయాలని చూస్తున్నారు

### ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలి

### కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగించాలని మహిళల నిరసన

తుంగతుర్తి, ఆగస్టు 17,(ప్రజా జ్యోతి):
పేదింటి ఆడబిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన వివాహాన్ని అందించేందుకు నాటి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సూచనలతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని మహిళా నాయకులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, తిరుమలగిరి మున్సిపల్



చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ...పేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదని, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల భవిష్యత్తు, ఆత్మగౌరవంతో ముడిపడిన కార్యక్రమాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న ఈ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. తొలుత రూ.51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచినట్లు తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించిందని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కల్యాణ లక్ష్మితో పాటు పేద ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. కల్యాణలక్ష్మి కోసం ఎదురుచూ




స్తున్న ప్రతి ఆడబిడ్డకు ఎన్నికల హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆడబిడ్డకు పథకం అమలు జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో తుంగతుర్తి, తిరుమలగిరి మాజీ ఎంపీపీ లు గుండగాని కవిత రాములు గౌడ్,నెమరుగొమ్ముల స్నేహలత, కొమ్మినేని సతీష్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్ లు పనికర లక్ష్మి, సోమలక్ష్మి, శకుంతల, గీత, జ్యోతి, త్రిశూల్, సర్పంచులు చింతకుంట్ల మనోజ్, మేడుదల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే కుంభం కృషితో కదిలిన యంత్రాంగం

### 3రోజుల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద నిధుల విడుదలకు హామీ

భువనగిరి,రూరల్ ఆగస్ట్ 17(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం,మేరకు భువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనల మేరకుబస్వాపురం రిజర్వా యర్ ను మరియు బిఎన్ తిమ్మాపురం పునరావాస నూతన,ఆర్ అండ్,ఆర్ కాలనీని మరియు అభివృద్ధి పనులను ఆర్



&ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు,యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి ఇరిగేషన్,ఎస్సి పంచాయతీ రాజ్ ఎస్సి ఆర్డీవో కృష్ణారెడ్డి ఎమ్మార్వో,జగన్మోహన్ ప్రసాద్ బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తో కలిసి ప్రాజెక్ట్ పనులను పరిశీ లించారు.అనంతరం ఆర్ అండ్ ఆర్,కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు, సోమవారం బస్వాపూర్ రిజర్వాయర్ ను పునరావసర గ్రామాన్ని ప్రాజెక్టు అధికా రులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.రెండు మూడు రోజుల్లో బిఎన్ తిమ్మాపురం ఆర్ అండ్ ఆర్ ఇండ్ల నష్టపరిహారం విడుదల చేస్తామని (ఆర్ అండ్ ఆర్) కమిషనర్ బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ కి గ్రామస్థుల సమక్షంలో తెలియజేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ని పలుమార్లు కలిసితిమ్మాపురం నష్ట పరిహారాల,గురించి విన్న వించడంతో స్పందించిన ముఖ్యమంత్రి సోమవారం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ని ప్రభుత్వ అధికారుల, బృందాన్ని బస్వాపూర్ రిజర్వాయర్ మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్దకు పంపించారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు. అధికారులు రెండు మూడు రోజుల్లో నిధులు విడుదల చేస్తారని తెలపడం వారికి ఊరి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో,భువనగిరి మాజీ సింగిల్విండో ఛైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఉడుత ఆంజనే యులు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి రావుల నందు,దంతూరి నరసింహ వల్లందాస్ గండయ్య,మోర నర్సిరెడ్డి నకిరేకంటి సుధాకర్ నకిరేకంటి రాము,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో ఘనంగా ముగిసిన తీజ్ ఉత్సవాలు

### బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వేడుకలు

భువనగిరి, ఆగస్ట్ 16(ప్రజాజ్యోతి ):
భువనగిరి పట్టణంలోని,31వ వార్డు బంజారాహిల్స్‌లో గత తొమ్మిది రోజులుగా బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా



భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు నేటితో ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో బంజారా మహిళలు, యువత,బస్తీ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. బంజారా సమాజంలో తీజ్ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. ఆడపడుచుల ఆత్మీయత, కుటుంబ సంక్షేమం, పంటల సమృద్ధి, సుఖసంతోషాలు, ప్రకృతి పట్ల గౌరవం, బంజారా సంస్కృతి–సంప్రదాయాల పరిరక్షణ తీజ్ పండుగ ప్రధాన ఉద్దేశాలుగా భావిస్తారు. ముఖ్యంగా బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తీజ్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయానికి నిదర్శనం. తీజ్ ఉత్సవాల ద్వారా యువతకు బంజారా సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలో ఐక్యత, సోదరభావం, మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ వెంకట్



నర్సింగ్ నాయక్ పూజారులు బానోత్ భీమా,భూక్యా రవి,ఉత్సవ కమిటీ సభ్యులు బానోత్ సంతోష్ , కాలి, ,బానోత్ జానయ్య, బానోత్ సోమయ్య, బానోతు సరోజ , బానోత్ లలిత, బానోత్ జ్యోతి, బానోత్ అనుషా, బానోతు శత్రు నాయక్" గుగులోతు ఇందల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ మజహార్, ఆబేదాలి, రాయల్ డయాగ్నొస్టిక్ అధినేత మొహమ్మద్ షఫీయుద్దీన్, సలీం, బస్తీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ప్రశాంతంగా,సంప్రదాయబద్ధంగా విజయవంతం కావడంతో నిర్వాహకులు,పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

## నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య కేసు దర్యాప్తు పురోగతి – 6 ప్రత్యేక పోలీసు బృందాలతో ముమ్మర గాలింపు.

దేవరకొండ,కొండ మల్లేపల్లి, ఆగస్టు 17, ( ప్రజా జ్యోతి ) :
కొండమల్లేపల్లి పట్టణంలోని జెబి కాలనీలో నివాసముంటున్న నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి దారుణ హత్య కేసు దర్యాప్తును నల్లగొండ జిల్లా పోలీసు యంత్రాంగం అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. నల్లగొండ జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ కేసు ఛేదన కోసం 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.



హత్య జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్న నేపథ్యంలో, హంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు అన్ని కోణాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈరోజు కొండమల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల అనుసారం పోలీసులు విజయేందర్ రెడ్డి మరియు చంద్రయ్య గారి ఆధ్వర్యంలో రూపా రెడ్డి నివాసం ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.రూపా రెడ్డి ఇంటి పక్కనే వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నందున, ఆ పరిసరాల్లో నివసించే వారిని మరియు వ్యాపారులను పోలీసులు ప్రత్యేకంగా విచారించారు. ఘటన జరిగిన సమయంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించారా అనే కోణంలో వివరాలు సేకరిస్తున్నారు.ప్రధాన దర్యాప్తు అంశాలు సాంకేతిక ఆధారాలు ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను, కాల్ డేటా రికార్డులను సాంకేతిక బృందం నిరంతరం విశ్లేషిస్తోంది.అనుమానితుల విచారణ ఇప్పటివరకు దాదాపు కోంత మందికి పైగా అనుమానితులను పోలీసులు క్షుణ్ణంగా విచారించారు.వ్యక్తిగత కోణాలు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు వ్యక్తిగత, ఆర్థిక లేదా వ్యాపార వివాదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.కేసుకు సంబంధించిన ఖచ్చితమైన ఆధారాలను సేకరిస్తున్నామని, అతి త్వరలోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంటామని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ప్రజలు లేదా స్థానికులకు ఈ కేసు గురించి ఎలాంటి సమాచారం తెలిసినా పోలీసులకు సహకరించాల్సిందిగా కోరడమైనది.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

హుజూర్ నగర్ ఆగస్ట్ 17 (ప్రజా జ్యోతి):
జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్



నేరాలు, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్స్‌పై పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణతో పాటు మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ద్వారా పటిష్టంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్లు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు వెల్లడించవద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, వాటిలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ మహబూబ్ జానీ, పోలీస్ కానిస్టేబుళ్లు జానిమియా, మహేష్, మహిళా కానిస్టేబుల్ అనూష, హోంగార్డు కాశయ్య, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, సత్యం, చారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో తొలి ప్రజావాణి

### తొలి రోజే 3 దరఖాస్తుల స్వీకరణ

కొండమల్లేపల్లి, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించింది. ఇకపై ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్






కార్యాలయంలో అన్ని శాఖల అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొండమల్లేపల్లి మండలంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సోమవారం (17-08-2026) కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తొలి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.తొలి ప్రజావాణి కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన 2 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన 1 దరఖాస్తు వచ్చాయి. మొత్తంగా 3 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇకపై ప్రతి సోమవారం కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండమల్లేపల్లి తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజల అసంతృప్తి

◆ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ నర్సింగ్ రావు ఆరోపణ

**నవీపేట్: ఆగస్టు 17, ప్రజా జ్యోతి.** మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి బి ఆర్ఎస్ శ్రేణులు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సాయి కిరణ్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు సొసైటీ చైర్మన్ అబ్బన్న మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నీరు గార్చే విధంగా కుట్రలు పన్నుతో హైకోర్టు స్టే పేరుతో పథకాలను రద్దు చేయాలని చూస్తున్నారని దీనివల్ల బడుగు బలహీన వర్గాల మహిళలకు అన్యాయం జరుగుతుంది కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం గత సంక్షేమ పథకాలను కొనసాగించాలని లేనిచో ఉద్యమాన్ని తీవ్రతరం



చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను కొనసాగించి ప్రజల్లో అనుమానాలకు తావు లేకుండా చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**కోటగిరి, ఆగస్టు 17, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం కోటగిరి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర పాలకుల డైరెక్షన్లో ముందుకు సాగుతున్నారని కోటగిరి మండల బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు కోటగిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాల మేరకు ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను తొలగించే కుట్రలను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని బి ఆర్ ఎస్ మండల నాయకులు తెల్ల రవికుమార్ విమర్శించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తొలగించి ఆయన ఆనవాళ్లను తొలగించే కుట్రలను సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రమంలో ఆంధ్ర పాలకులు తెలంగాణ ఏర్పాటు అవుతే అంధకారమే మిగులుతుందని విమర్శలు చేశారని పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచింది అని అన్నారు అభివృద్ధి ఆనవాళ్లను చెరిపి వేసేందుకు ఆంధ్ర



పాలకులు చేస్తున్న కుట్రలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో పావులు కదుపుతున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి ఆయన గురువు చంద్రబాబు గురుదక్షిణ కోసం తెలంగాణను అంధకారం చేస్తూ వెనక్కి నెడుతున్నారని మండిపడ్డారు ఆంధ్ర పాలకుల కుట్రలను తెలంగాణ ప్రాంత ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలలో రేవంత్ పాలనపై అవగాహన కల్పించి ఆయన కుట్రలో కుతంత్రాలను ప్రజలకు వివరించాలి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్ర పాలకులు చేస్తున్న కుట్రలన్నింటినీ ప్రజలకు తెలియజేసి రాబోయే రోజులలో సీఎం రేవంత్ రెడ్డిని గద్ద దింపాలి అన్నారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించకపోతే మహిళలతో కలిసి రోడ్లపైకి వచ్చి ఆందోళనలు ఉధృతం చేస్తాము అన్నారు అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెనకాడబోము అన్నారు అనంతరం తాసిల్దార్ గంగాధర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు తక్షణమే ప్రభుత్వానికి నిరసన కార్యక్రమాల నివేదికలు పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు మోరే కిషన్ మాజీ ఎంపీటీసీలు ఫారుక్ శివకాంత్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు దేవేందర్ కప్ప సంతోష్ నజీర్ కుమ్మరి లక్ష్మి శంకర్ గౌడ్ ఆంజనేయులు కర్ణ గజేందర్ మసూద్ కుమ్మరి హనుమాన్లు చిన్న అరవిందు గంగా ప్రసాద్ గౌడ్ వడ్ల ఉమాకాంత్ జలాల్ కమ్మరి గగన్ రుద్రంగి సందీప్ మంజునాథ్ కమ్మరి విజయ్ వడ్ల శ్రీనివాస్ కన్నం సాయిలు పాషా బాయ్ బేగరి మారుతి మామిడి నవీన్ పాలగంగారం మేత్రి గంగాధర్ కప్ప జై సూర్య గూడు సాబ్ శివ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లింబూర్ గ్రామంలో సాహిత్య రత్న, లోక్ షాహిర్

◆ డాక్టర్ అన్న బహు సాటే 106 వ జయంతి వేడుకలు

**డోంగ్లి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో సోమవారశీ లోక్ సాహిర్ అన్నాభావు సాటె జయతి సందర్భంగా అన్న బహు సాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. డాక్టర్. అన్న బహు సాటే సామాజిక





సమానత్వం,దళితుల హక్కులు, కార్మికుల సంక్షేమం కోసం జీవితంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన రచనలు, పాటలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు సమాజంలో అణగారిన వర్గాలకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. అన్న బహు సాటే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని విద్య,సామాజిక చైతన్యం, సమానత్వ భావనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింబూర్ గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్,మాజీ సర్పంచ్ మధుకర్ పాటిల్ , వార్డ్ సభ్యులు, గ్రామ పేదలు గ్రామస్తులు, అన్న బహు సాటే యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో నిర్వహించిన ప్రజావాణికి అపురూప స్పందన

◆ మొదటి రోజే 20 దరఖాస్తులు

**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా స్థాయిలోనే కాకుండా, మండల స్థాయిలో కూడా ప్రతి సోమవారం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించడంతో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అపురూప స్పందన వచ్చింది. పంచమి పండుగ కావడం వల్ల కొంతమంది తమ దరఖాస్తులను అందజేయలేకపోయారు. వచ్చే సోమవారం ప్రజావాణికి మరింత బాధితుల ఫిర్యాదులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనిధి, తహసిల్దార్ సవాయిసింగ్, ఎంపీఓ మహబూబ్, వివిధ శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన ఈ ప్రజావాణికి 20 ఫిర్యాదులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారిని శ్రీనిధి వెల్లడించారు . తమ పరిధిలో ఉండే సమస్యలను పరిష్కరిస్తామని, జిల్లాస్థాయి సమస్యలు ఉంటే అవి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనిధి వెల్లడించారు.







### బీర్కూర్ విద్యార్థిని శివ

# సేతనకు జాతీయ స్థాయి ఘనత

**96 శాతంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు**

**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఆగస్టు 17:** కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదలతో బీర్కూర్‌కు చెందిన మల్లెల



శివ సేతన ప్రతిభ చాటారు. దేశవ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు హాజరైన సీయూఈటీ ప్రవేశ పరీక్షలో 96 శాతం సాధించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సులో హిస్టరీ విభాగంలో సీటు సాధించారు. సివిల్స్ పరీక్షకు సిద్ధమై భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న శివ సేతన.. సీయూఈటీ ప్రవేశ పరీక్ష కోసం మూడు నెలల పాటు ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. తక్కువ సమయంలోనే క్రమశిక్షణతో చదివి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో మంచి పర్సంటైల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శివ సేతన తల్లిదండ్రులు క్యా కప్ప, మల్లెల అనిత ఇద్దరూ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్న వయసులోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్న ఆమె.. భవిష్యత్తులో సివిల్స్‌లో విజయం సాధించి ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.



# కల్హేర్‌లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**కల్హే ర్. 17.ఆగస్టు ప్రజా జ్యోతి.** కల్హేర్: నాగుల పంచమి పండుగను ప్రజలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, భక్తులు ఉదయం నుంచే సమీపంలోని పుట్టల వద్దకు చేరుకుని నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు, నైవేద్యాలు సమర్పించి పసుపు, కుంకుమలతో నాగదేవతను పూజించారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు మొక్కుకున్నారు. ఆలయాలు, పుట్టల వద్ద భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కల్హేర్, మార్డి, మాసనపల్లి, బీబీపేట్, ఖానాపూర్, మహాదేవపల్లి, మీరాఖాన్‌పేట్, కృష్ణాపూర్, ఇందిరానగర్, రాపర్తి తదితర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా



నిర్వహించారు. నాగదేవతకు కరువు కాటకాలు తొలగి, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 17:**-సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఈ నెల 18న సంగారెడ్డి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 18 న ఉదయం 10:30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



# శ్రీ శ్రీ శ్రీ నాగేశ్వర మందిర ప్రారంభ మహోత్సవ కార్యక్రమం

◆ ముఖ్యఅతథిగా పాల్గొన్న సిద్దు రావణ్

**జహీరాబాద్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి పండుగను అత్యంత శ్రద్ధ భక్తితో భక్తులు జరుపుకుంటారు. ఇది కేవలం పాములకు పాలు పోసి ఆచారమే కాకుండా ప్రకృతిని భూమిలోని జీవశక్తిని గౌరవించాలని బోధిస్తుంది. క్షమ... సమతుల్యత... మన లోని కోపం, అహంకారం వంటి విషపు ఆలోచనలను అణిచివేయాలని సందేశం ఇస్తుంది. పూజలో పాలు శాంతికి ... బెల్లం మధురత్వానికి ... కొబ్బరికాయ స్వచ్ఛతకు... వడపప్పు సరళతుకు.. ప్రత్యేకగా ఉంటాయని నాగుల పంచమి పండుగను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండలం కాసిం పూర్ గ్రామంలో నూతన నాగేశ్వర మందిర ప్రారంభ మహోత్సవం శ్రీ శ్రీ మానసా దేవి మందిరం దగ్గర అత్యంత వైభవంగా జరిగింది గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కూడా జరిగింది. ముఖ్యఅతిథి సిద్దు రావణ్ ని సర్పంచ్, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ మరియు శాంతి ఫౌండేషన్ చైర్మన్ సిద్దు రావణ్ గ్రామ సర్పంచ్, భీమ్ ఆర్మీ నాయకులు బాలరాజు, నరసింహ, ధనరాజ్, రాహుల్, రవీందర్ గ్రామ సర్పంచ్ రవి పెద్దలు యువకులు అనంతరం, అశోక్, శ్రీనివాస్ సదానంద్ ,శ్రీకాంత్, సుభాష్ గోపాల్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు నీటిని వెంటనే విడుదల చేయాలి

◆ కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి ◆ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** నల్లవాగు ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ పంటలకు నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరోపించారు. రైతుల పంటలను కాపాడేందుకు నల్లవాగు నీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సబ్ కలెక్టర్ ఉమా హారతికి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత వారం రోజులుగా వర్షాలు లేకపోవడంతో నల్లవాగు ప్రాజెక్టు పరిధిలో సాగు చేసిన వరి పంటలు నీటి కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల కోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని, పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడితే తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ పంటలకు విడుదల చేయకపోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యమని ఆయన విమర్శించారు. రైతుల పంటలు ఎండిపోకుండా వెంటనే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని ఆరోపంచారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి షరతులు, కోతలు లేకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పేద



కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గ రైతుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లవాగు ప్రాజెక్టు నీటిని వెంటనే పంటలకు విడుదల చేయాలని, కళ్యాణ లక్ష్మి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు





చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత బలంగా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌పై కౌన్సిలర్‌ల ఆగ్రహం

**జిన్నారం(ప్రజాజ్యోతి)** మున్సిపల్ కమిషనర్ నరేందర్‌రెడ్డి తీరుపై పలువురు కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కమిషనర్‌ను కౌన్సిలర్ లు కృష్ణ, పర్వతాలు, కుమారస్వామి, వెంకటేష్, స్వప్న రాజేందర్‌రెడ్డి, దీన ప్రవీణ్ నిలదీశారు. మున్సిపాలిటీలో అనుమతులు, పన్నుల వసూళ్లు, అధికారిక సమాచారంపై కమిషనర్‌ను ప్రశ్నించారు. అనుమతుల విషయంలో డబ్బులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారంటూ కౌన్సిలర్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా కమిషనర్ తమతో దురుసుగా మాట్లాడటంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్ ల ను గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఊట్ల గ్రామంలోని రాధా కన్వెన్షన్‌కు సంబంధించిన అనుమతుల వ్యవహారంపైనా కౌన్సిలర్ లు ప్రశ్నలు సంధించారు. సంబంధిత అంశం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ఆస్తి పన్ను ఎందుకు వసూలు చేశారని కమిషనర్‌ను నిలదీశారు. మున్సిపాలిటీకి సంబంధించిన కీలక సమాచారం, అనుమతులు, పన్నుల వివరాలను కౌన్సిలర్లకు అందించడం లేదని ఆరోపించారు. కమిషనర్ వ్యవహారశైలిపై కౌన్సిలర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మున్సిపల్ పరిపాలనలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. అనుమతులు, పన్నుల వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కమిషనర్‌ను జిన్నారం నుంచి వెంటనే బదిలీ చేయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.



### మాణిక్ ప్రభుఆలయ

# కమిటీ అధ్యక్షునిగా ఆమేటి కిట్టు..!

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని మాణిక్య ప్రభు మందిరం ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్ గా తోపాజి అనంత కిషన్, అధ్యక్షునిగా అమేటి కృష్ణ (కిట్టు) ప్రధాన కార్యదర్శి గా కొవ్వూరు హనుమంతు, కోశాధికారిగా నాయి కోటి నాగరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా



శ్రీనివాస్ గౌడ్, కొండాపురం జగన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పరమేశ్వర్ గౌడ్, గుండ్లపల్లి నరేష్ కుమార్, సహాయ కా దర్శులుగా నామ శ్రీనివాస్, అమేటి రాజేంద్ర ప్రసాద్,గౌరవ అధ్యక్షులుగా ఆమెటి మహేందర్, సలహాదారులుగా మిఠాయి నారాయణ, ఆమెటి ప్రభులింగం, కొంపల్లి విద్యా సాగర్, పంపాటి కృష్ణ మూర్తి, ప్రహ్లాద్, అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేష్, బలవంతరావు, ర్యాకల సంతోష్ కుమార్, కాంశెట్టి శంకర్, శంకర్, వెంకట్, మధు, పెంటయ్య, అనుముల సంతోష్, శేఖర్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు ఆమెటి కృష్ణ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో కృషి చేస్తారని చెప్పారు.

# వెల్దుర్తిలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 17:** వెల్దుర్తి పట్టణంలో నాగుల పంచమి పర్వదినాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో మహిళలు పుట్టల వద్దకు చేరుకుని పుట్టలకు పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను దర్శించుకుని, గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. నాగుల పంచమి సందర్భంగా పుట్టల వద్ద మహిళలతో సందడి నెలకొంది. భక్తుల రాకతో ఆలయాలు, పుట్టల పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సాపూర్ నుండి వెల్దుర్తి మీదుగా యాదగిరిగుట్టకు నూతన బస్సు సర్వీస్ ప్రారంభం








**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** ప్రయాణికుల సౌకర్యార్థం నర్సాపూర్ డిపో నుండి యాదగిరిగుట్టకు నూతన బస్సు సర్వీస్ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. నర్సాపూర్ నుంచి బయలుదేరే ఈ బస్సు మంగలపర్తి, వెల్దుర్తి, తూప్రాన్, గజ్వేల్ మీదుగా యాదగిరిగుట్టకు చేరుకోనుంది. యాదగిరిగుట్టకు నేరుగా బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో వెల్దుర్తి మండల పరిధిలోని ప్రయాణికులు, ముఖ్యంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. బస్సు ప్రారంభోత్సవంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని జలాల్‌పూర్‌లోని కాళికామాత ఆలయం వద్ద నూతన బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సర్వీస్‌ను ప్రారంభించారు. యాదగిరిగుట్టకు వెళ్లే భక్తులకు రవాణా కష్టాలు తొలగేలా నూతన బస్సు సర్వీస్ అందుబాటులోకి రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు బీమా పథకాన్ని నిరంతరంగా కొనసాగించాలి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 17:** రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్న రైతు బీమా పథకాన్ని ఎలాంటి విరామం లేకుండా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబానికి ఆధారమైన వ్యక్తి అనుకోని మరణానికి గురైనప్పుడు రూ.5 లక్షల బీమా సాయం అందడం వల్ల ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భరోసా కలుగుతుందని ఆయన తెలిపారు.రైతు కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా ఈ పథకం కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 2025--26 సంవత్సరానికి సంబంధించిన రైతు బీమా కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో 2026--27 సంవత్సరానికి కూడా ఈ పథకాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కొనసాగించేలా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని మైసయ్య యాదవ్ కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కే.అశోక్ రెడ్డి, జిల్లా ముఖ్య సలహాదారు కొండ ఎల్లం యాదవ్, జిల్లా సభ్యులు పి. మల్లేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణికి 11 ఫిర్యాదులు



**చేర్యాల, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని ముస్త్యాల రైతు వేదికలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించారు.ఇందులో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన సమస్యలపై 4, భూ సమస్యలపై 3, రైతు భరోసా కోసం 1, ఇందిరమ్మ ఇళ్ల కోసం 1, ఉపాధి హామీ పథకం బకాయిల కోసం 1, తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) పోస్టు భర్తీ కోసం 1 ఫిర్యాదు అందాయి.ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై చెట్ల నరికివేత

♦ పట్టించుకోని అధికారులు



**ములుగు,ఆగస్టు17(ప్రజాజ్యోతి)** వాతావరణ కాలుష్యాన్ని తట్టుకోవడం,సమృద్ధిగా వర్షాలు కురవడం కోసం ప్రభుత్వం కోట్లల్లో డబ్బులు వెచ్చించి మొక్కలు నాటడం,మొక్కలు వృక్షాలుగా ఎదగడానికి నీరు పోసి కంటికి రెప్పలా కాపాడి పెంచితే వాటిని కొందరు నరికి వేస్తున్న సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్టైనా లేకపోవడం దురదృష్టకరం.ములుగు హవేలీ ఫంక్షన్ హాల్ పక్కన రాజీవ్ రహదారి పై ఉన్న సుమారు 15 చెట్ల వరకు నరికివేశారు.దీనికి సంబంధించి అధికారులు చూసి చూడనట్లు వదిలివేయడంతో హరితహారానికి తూట్లు పొడుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.ఎన్నో చెట్లు నరికివేసిన ఇప్పటికీ ఎవరి పై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని సంబంధిత అధికారులు మొద్దు నిదురను వీడి ఇప్పటికైనా మేల్కొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిరుద్యోగ యువత భవితకు భరోసా

♦ జాబ్ మేళాపోర్టల్ ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి











**మనోహరాబాద్, ఆగస్టు 17( ప్రజా జ్యోతి)** తెలంగాణలోని తొలి సారిగా జిల్లాలలో జాబ్ మేళా పోర్టల్ రూపొందించడంలో మెదక్ ప్రథమ స్థానం సోమవారం,జిల్లా కలెక్టర్ చొరవతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై. ప్రత్యేక శ్రద్ధ కల్పిస్తున్నట్లు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.మెదక్ ఎంప్లాయ్‌మెంట్, స్కిల్స్ ఢ ఇండస్ట్రీ కనెక్ట్ జాబ్ మేళా పోర్టల్ప్రారంభోత్సవంలో మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.మెదక్ జిల్లా ఇంచార్జి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి పర్యటనలో భాగంగా శాంతాబయోటిక్స్ పరిశ్రమలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రత్యేక చొరవతో , సీనియర్ అధికారులు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థుల సమక్షంలో మెదక్ ఎంప్లాయ్‌మెంట్, స్కిల్స్..ఇండస్ట్రీ కనెక్ట్ జాబ్ మేళా పోర్టల్‌ను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు.గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత భవితకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతనందిస్తుందన్నారు. మెదక్ జిల్లాలో జాబ్ మేళా ఈ పోర్టల్ అనేది విద్యార్థులు, ఉద్యోగార్థులు, నైపుణ్య సంస్థలు మరియు స్థానిక పరిశ్రమలను ఒకే, ధృవీకరించబడిన వ్యవస్థపై అనుసంధానించడానికి జిల్లా స్థాయిలో అభివృద్ధి చేయబడిన ఒక డిజిటల్ వేదిక. అని తెలిపారు. మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు చెందిన జిల్లా ఐటీ బృందం మరియు ఐటీసీ లిమిటెడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయబడిన జాబ్ మేళా జిల్లా స్థాయిలో ఒక ప్రత్యేకమైన, సమీకృత ఉపాధి–నైపుణ్య వేదికను ప్రారంభించిన తెలంగాణలోని తొలి జిల్లాలలో మెదక్‌ను ఒకటిగా నిలబెట్టింది. అని అభివర్ణించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసం జాబ్ మేళాఅనేది ఒక రెండు–ట్రాక్ రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫారమ్. ఇది ధృవీకరించబడిన విద్యార్థి ప్రొఫైల్‌లను యజమానుల అవకాశాలతో సరిపోల్చడానికి వీలు కల్పిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి రిజిస్ట్రేషన్ ప్రత్యక్ష ప్రసారం కాకముందే వారి సంస్థచే ధృవీకరించబడేలా నిర్ధారిస్తుంది –అని తెలిపారు. ఇందులో ప్రతి కళాశాల నుండి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ప్లేస్‌మెంట్ మేనేజర్లుగా వ్యవహరిస్తారన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 100 ఇండస్ట్రీలు కలవని వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఏ పరిశ్రమలో జాబు పొందాలో వారికి తెలియని పరిస్థితి ఉందని, చాలామంది హైదరాబాదు వంటి నగరాలకు ఉద్యోగాల గురించి వెళ్తున్నారని అలా కాకుండా మన జిల్లాలోని నిరుద్యోగ యువత వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకుని సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ఈ పోర్టల్ ద్వారా అన్ని ఇండస్ట్రీకు లాగిన్ పాస్వర్డ్ ఇస్తున్నామని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, అ లా చైర్పర్సన్ సుబ్బారావు, ఐ టి సి ఆనంద్, ఈడియం సందీప్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

♦ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపయ్య



**తొగుట, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాలో ఎమ్మార్పీఎస్ ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి పాపయ్య పిలుపునిచ్చారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి పంక్షనల్ సోమవారం జరిగిన సిద్దిపేట జిల్లా సదస్సులో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ సమక్షంలో ఇతర సంఘాలలో పనిచేస్తున్న సిద్దిపేట జిల్లాకు చెందిన కేపీ రాజేందర్, చేర్యాల కు చెందిన భూమిగారి రాజేందర్, నంగునూరు గ్రామంలో దేవులపల్లి రాజేందర్ తో పాటు వివిధ మండలాలకు సంబంధించిన సినియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ లో చేరారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ మాట్లాడుతూ సంఘంలో కి చేరిన నాయకులకు సీనియారిటీని పట్టి త్వరలో మంచి పదవులు వస్తాయని, పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా సిద్దిపేట జిల్లా లో పనిచేయాలని, సిద్దిపేట జిల్లా లో ఎంఆర్పీఎస్ ఇంకా బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ మూడు న జర్గగబోయే ర్యాలీ కి సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులు మాదిగ సోదరులు, యువత, మేధావులు అత్యధికంగా పాల్గొనాలని, మాదిగలకు వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులందరికీ వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు మంచర్ల యాదయ్య, రాష్ట ప్రధాన కార్యదర్శి సిద్ధిని రాజమలయ్య, రాష్ట కార్యదర్శి బొంబాయి వెంకట్, జిల్లా ఉపాధ్యకులు జంగపల్లి సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డ ప్రశాంత్, యువసేన అధ్యక్షుడు లింగాల మహేష్, జిల్లా కార్యదర్శి కాసర్ల నర్సింలు, జిల్లా నాయకులు లింగాల స్వామి, ఎల్లం, జంగిర్, కొలుపుల నవీన్, నర్సిములు, డి.ఎల్లం, జోగు మహేందర్, డప్పు శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మొదటి రోజే ప్రజావాణికి 12 దరఖాస్తులు

♦ సుడా వైస్ చైర్మన్, ఆర్ అండ్ బిఏఈలు గైర్హాజరు



**సిద్దిపేటఅర్బన్, ఆగస్ట్17 (ప్రజాజ్యోతి):-** మొదటి సారిగా మండలాల వారీగా ప్రారంభించిన ప్రజావాణికి తొలిరోజైన సోమవారం 12 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం సిద్దిపేట అర్బన్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి ప్రజావాణి కావడంతో సుమారు 24 శాఖలకు సంబంధించి హాజరుకావాలని నోడల్ అధికారి సమాచారం అందించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది. రెవెన్యూ ల్యాండ్ సమస్యలకు సంబంధించి ఐదు, గృహజ్యోతికి సంబంధించి ఒకటి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నాలుగు, స్థానిక గ్రామాల సమస్యలపై రెండు, మొత్తంగా 12 దరఖాస్తు లు వచ్చినట్లు నోడల్ అధికారి ఎంపీడీవో మార్టిన్ లూథర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించి మండల వ్యాప్తంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను మండల పరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, పరిష్కారం కానీ దరఖాస్తు లను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిరణ్, 3 టౌన్ సిఐ లక్ష్మీ బాబు, మండల విద్యాధికారి రాజప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనాథ్, డిప్యూటీ తాసిల్దార్ ఉదయశ్రీ, విద్యుత్ ఎ ఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీ ఓ రాజు, ఆయా శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సుడా వైస్ చైర్మన్, ఆర్ అండ్ బిఏఈలు గైర్హాజర్**

తొలిరోజు ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావలసి ఉండగా సుడా వైస్ చైర్మన్, ఆర్ అండ్ బి ఏ ఈ లు గైర్హాజరయ్యారు. మండలాల వారీగా సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి తొలిరోజే అధికారులు గైర్హాజరు కావడం పట్ల పలువురు చర్చించుకోవడం కనిపించింది. ఈ విషయమై నోడల్ అధికారిని వివరణ అడగగా సమావేశానికి రాకపోవడం పట్ల తనకు ఎటువంటి వివరణ ఇవ్వలేదని తెలిపారు.

# ఓబీసీ మోర్చా రాష్ట్ర సమావేశంలో సిద్దిపేట జిల్లా నాయకులు



**మిరుదొడ్డి, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సిద్దిపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లన్నగారి బిక్షపతి, జనరల్ సెక్రటరీ బొడ్డు నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ వర్గాల సమస్యలు, హక్కులు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, జిల్లాలో మోర్చాను గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఓబీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులు బిక్షపతి తెలిపారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

**మిరుదొడ్డి,ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):** మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల ఎంపీడీవో కార్యాలయలలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని మోతే మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, అక్బర్‌పేట మాజీ సర్పంచ్ ధర్మారం స్వరూప బుచ్చయ్య దరఖాస్తు అందజేశారు. మోతే గ్రామానికి రూ.2,90,780, అక్బర్‌పేటకు సుమారు రూ.10 లక్షల పెండింగ్ బిల్లులు ఉన్నాయని తెలిపారు. అలాగే మోతే కమాన్ వద్ద రహదారిని బాగు చేసి బీటీ రోడ్డు నిర్మించాలని, మోతే నుంచి మిడిదొడ్డి వరకు బీటీ రోడ్డు వేయాలని కోరారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలో ఐదు, మిరుదొడ్డి మండలంలో ఐదు దరఖాస్తులు ప్రజావాణికి వచ్చినట్లు అధికారులు తెలిపారు.




## సంక్షేమ పథకాలను రద్దు చేసే ఆలోచనను విరమించుకోవాలి

– బిఆర్ఎస్ జిల్లా నాయకులు గొట్టం భైరయ్య



**మిరుదొడ్డి, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):** కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, చేయూత వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో అమలు చేయకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య ఆరోపించారు. సోమవారం మిరుదొడ్డి విలేకరులతో ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, రైతు బీమా పథకాలను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపులోనూ జాప్యం జరుగుతోందని, రైతుబంధు, చేయూత పింఛన్లను సకాలంలో అందించడంలేదని విమర్శించారు. సంక్షేమ పథకాలను రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజల మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పల్లవి జూనియర్ కళాశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం






- మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు సూచనలు

**పరిగి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లవి జూనియర్ కళాశాలలో సోమవారం షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 112 డయల్ సేవలు, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణకు 1098 సేవలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ అలాగే ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పల్లవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, అధ్యాపకులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టొద్దు

- కలెక్టర్ దీపక్ తివారి





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 113 ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ స్వీకరించారు. పెన్షన్లు, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు సమర్పించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలోనూ ప్రజావాణి ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఇకపై ప్రతి సోమవారం ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే తమ సమస్యలను పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనింగ్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, జడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్వో స్వర్ణలత, డీఆర్డీఓ శ్రీనివాస్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, ఆగస్టు17. (ప్రజా జ్యోతి):** నాగుల పంచమి పర్వదినం సందర్భంగా బాపూజినగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. నాగుల పంచమి రోజున నాగ దేవతను పూజించడం వల్ల కాలసర్ప దోషాలతో పాటు రాహు--కేతు దోషాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని అన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, నరసింహ ముదిరాజ్, అశోక్ యాదవ్, కంపల్లి శ్రీకాంత్, జైపాల్ రాకేష్, అర్చకులు సాయి పంతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్రాజ్ గౌడ్ మృతదేహానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాళి

ఆనంద్‌బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**బోయిన్‌పల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :** బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్‌బాబు తండ్రి బాల్రాజ్ గౌడ్ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావుతో కలిసి బాల్రాజ్ గౌడ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనంద్‌బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి, బాల్రాజ్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

### సోషల్ జస్టిస్‌పై

# రేవంత్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

- ముదిరాజ్ మహాసభ
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్
- ముదిరాజులకు, బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలి: ముకుంద నాగేశ్వర్



**పరిగి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "కేసీఆర్ ఫ్యామిలీ జస్టిస్ చేస్తే నేను సోషల్ జస్టిస్ చేశాను" అని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు గడిచినా ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లోని హామీలను అమలు చేయకపోవడం సామాజిక న్యాయం కాదని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 30 శాతం జనాభా కలిగిన కొడంగల్ నియోజకవర్గంలోని ముదిరాజ్‌లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జి.ఓ. నెం.15 ప్రకారం బీసీ–డీ గ్రూపు నుంచి బీసీ–ఏ గ్రూపులోకి మారుస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు కేటాయిస్తేనే నిజమైన సామాజిక న్యాయం అవుతుందని, అయితే ప్రభుత్వం ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లో బీసీలకు న్యాయమైన వాటా ఇవ్వలేదని ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ ఎమ్మెల్యే స్థానం ఎస్సీ రిజర్వ్ కాగా, మిగిలిన పరిగి, కొడంగల్, తాండూరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని, జిల్లాలో ఒక్క బీసీకి కూడా జిల్లా లేదా రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పించకపోవడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవుల్లో ఒక్క బీసీకి కూడా అవకాశం ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మిగిలిన పాలనా కాలంలో అయినా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లోని హామీలను అమలు చేసి, బీసీలకు న్యాయమైన వాటా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో బీసీ వర్గాల ఆగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- 2.76 లక్షల ఓటర్లలో 2.23 లక్షల మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పణ -- 52,872 మంది ఏ.ఎస్.డి జాబితాలో



**పరిగి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను విడుదల చేసినట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఇఆర్ఓ)ం వికారాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు పరిగి నియోజకవర్గంలో మొత్తం 2,76,260 మంది ఓటర్లు ఉన్నారని, ఇంటింటి ఎన్యూమరేషన్ కార్యక్రమంలో భాగంగా 2,23,388 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారని సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

అదేవిధంగా ఆబ్సేంట్, షిఫ్టెడ్, డెత్ అలాగే డబుల్ (ఏ.ఎస్.డి) కేటగిరీలో 52,872 మంది ఓటర్లను గుర్తించినట్లు వెల్లడించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లకు నోటీసులు జారీ చేయనున్నామని, వారు సెప్టెంబర్ 16వ తేదీలోపు తమ వివరణను అందజేయాల్సి ఉంటుందని చెప్పారు.

ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సమాచారం అందించాలని వాసు చంద్ర సూచించారు.

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని హబ్సిగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ భారీ ధర్నా



**ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హబ్సిగూడ, ఉప్పల్, రామంతాపూర్, చిలుకానగర్, నాచారం, మల్లాపూర్, ఎస్‌బీ కాలనీ, కాప్రా, కుషాయిగూడ, చర్లపల్లి, కాప్రా, ఏఎస్‌రావునగర్ తదితర డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాకు తరలివచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు పోరాటం ఆగదు

పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు వెంటనే ఇవ్వాలి: ముద్దం నర్సింహ యాదవ్







**బోయిన్‌పల్లి, ఆగస్టు17 (ప్రజాజ్యోతి) :** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పేదలు, మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిలిపివేస్తోందని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన ఆధ్వర్యంలో సోమవారం సుమారు 300 మందితో బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి హస్మత్‌పేట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.


అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు "ఇవ్వాలి.. ఇవ్వాలి.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే లబ్ధిదారులకు అందించాలని ముద్దం నర్సింహ యాదవ్ డిమాండ్ చేశారు. ఆడబిడ్డల జీవితాల్లో భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారిని నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు.


అలాగే తొలగించిన నిరుపేదల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ "ఇవ్వాలి.. ఇవ్వాలి.. పేదల పెన్షన్లు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. పేదల పొట్ట కొట్టకుండా వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరారు. కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేసి గర్భిణీలు, బాలింతలకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ముద్దం నర్సింహ యాదవ్ హెచ్చరించారు. పేదలు, మహిళలు, ఆడబిడ్డలు, నిరుద్యోగులు, సామాన్య ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం స్పందించి సంక్షేమ పథకాలను అమలు చేసే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, గడ్డం నర్సింగ్‌రావు, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, ఖదీర్‌తో పాటు సీనియర్ మహిళా నాయకురాళ్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్లూ.. మీ పేరు జాబితాలో ఉందో లేదో చూసుకోండి

షాద్‌నగర్ మున్సిపాలిటీలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల






**షాద్‌నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అనంతరం రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ విడుదల చేశారు. పట్టణంలోని 28 వార్డులకు సంబంధించిన బూత్‌ల వారీగా జాబితాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఓటర్లు తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. వివరాల్లో తప్పులు, అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే నిర్ణీత గడువులో సంబంధిత బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల అధికారులను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ముందుగానే తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని అగ్గనూరు బసవేశ్వర్ సూచించారు. కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు భాస్కర్, శారద, సంతోషమ్మ, హరీష్, అగ్గనూరు నందు, అగ్గనూరు కిట్టు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యంతో ఉన్న విద్యార్థికి ట్రై సైకిల్ అందజేత



**కొడంగల్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి :** కిసాన్ బంద్ సతీష్ స్నేహ వారి సహకారంతో, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అంగవైకల్యం కలిగిన శ్రీహర్షకు ట్రై సైకిల్ తో పాటు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల కొండారెడ్డిపల్లి నుంచి పాఠశాలకు ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు శ్రీహర్ష ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన విద్యావంతుల వేదిక ప్రతినిధులు, దాతల సహకారంతో ఈ ట్రై సైకిల్‌ను అందజేశారు. విద్యార్థి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, అతని రాకపోకలు సులభతరం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న విద్యార్థులకు చేయూతనందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీహర్ష విద్యాభ్యాసంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, కొడంగల్ మండల విద్యాధికారి రామిరెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ గౌరారం గోపాల్, కార్యదర్శి పల్నాటి అనిల్ కుమార్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, రాములు, బసప్ప, ఎస్. నరసింహులు, అమ్మ నాన్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్‌పై స్టే ఎత్తివేయాలి

పెండింగ్ దరఖాస్తులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి: రవీందర్ యాదవ్




**షాద్‌నగర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి):** కల్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాలపై ఉన్న స్టేను వెంటనే ఎత్తివేసి, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయని అన్నారు. పథకాలను నిలిపివేయడం పేద కుటుంబాలపై భారం మోపడమేనని పేర్కొన్నారు. హైకోర్టులో కేసు కొనసాగుతున్న సమయంలో ప్రభుత్వం సకాలంలో కౌంటర్ దాఖలు చేసి, పేదల ప్రయోజనాలను కాపాడేందుకు సమర్థవంతంగా వాదించాల్సి ఉండేదన్నారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయకపోగా, ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నిలిపివేయాలని చూడటం సరికాదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, తులం బంగారం హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పేద ఆడబిడ్డల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిర్ణయాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే ప్రజల తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, నరేందర్, రాజ్యలక్ష్మి, రాంబాల్ నాయక్‌తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ భవనం మీద నుండి కిందపడి వ్యక్తి మృతి




**శేరిలింగంపల్లి,ఆగస్టు17(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో గత కొంతకాలంగా హాస్టల్లో ఉంటున్న ప్రకాశం జిల్లా కనిగిరి నివాసి కల్లూరి సుబ్బారావు (38)సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హాస్టల్ బిల్డింగ్ మీద నుండి కింద పడి చనిపోవడం జరిగినది. హాస్టల్ యజమాన్యం ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేయడం జరిగినది. హాస్టల్ యజమాన్యంతో మాట్లాడి సంఘటన వివరాలు సేకరించడం జరిగినది. ఇది హత్య,ఆత్మహత్య అనే కోణంలో పోలీస్ శాఖ సంఘటన స్థలంలో వివరాలు సేకరించడం జరిగింది. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించిన ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ హత్యనా ఆత్మహత్యనా అనే కోణంలో కేసు నమోదు చేశాం అని తెలిపారు.

# నానో ఎరువులతో పంటలకు మెరుగైన దిగుబడులు

## ఫెర్టిలైజర్ యాప్‌తో ఎరువుల బుకింగ్

బుగ్గారం, ఆగస్టు 17(ప్రజాజ్యోతి ): అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) ఆధ్వర్యంలో బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలు, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి అక్షిత మాట్లాడుతూ దేశంలో నానో ఎరువుల వినియోగం ఐఎఫ్‌ఎఫ్‌సీఓ ప్రవేశపెట్టిన నానో యూరియాతో ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం నానో యూరియా, నానో డీఏపీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాధారణ యూరియా వినియోగంలో 25–30 శాతం వరకు మాత్రమే నత్రజని మొక్కలకు అందుతుండగా, నానో యూరియా వినియోగంతో 80–85 శాతం వరకు నత్రజని మొక్కకు అందుతుందన్నారు. రైతులు తొలిదఫా అడుగుమందుతో పాటు అనంతరం రెండు దశల్లో నానో యూరియాను




సాధారణ యూరియాను వినియోగించి, పైపాటుగా పిచికారీ చేస్తే మంచి ఫలితాలు పొందవచ్చని సూచించారు.

**ఫెర్టిలైజర్ యాప్‌తో ఎరువుల బుకింగ్:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్' యాప్ ద్వారా రైతులు అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగానికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ యాప్ జిల్లాలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ సర్పంచ్ రాయిళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుర్రపు తిరుపతి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి, ఆగస్టు 17, ప్రజా జ్యోతి : ఎండపల్లి మండలంలోని బాధిత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి సోమవారం పరామర్శించారు. పాత గూడూరు



గ్రామానికి చెందిన బలిజపెల్లి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన నులిగొండ వేణుగోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అలాగే గుల్లకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్నం లక్ష్మణ్ తండ్రి పొన్నం నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి, ఒక్కో కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించి,.బాధిత కుటుంబాలకు అండగా నిలిచి భరోసా ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్, పలు గ్రామాల సర్పంచులు , ఎంజీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## బీర్‌పూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

బీర్ పూర్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కొరకు "ప్రజావాణి" (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల




నుంచి మొత్తం 8 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు తమ భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, మరియు గ్రామాలలోని ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై అధికారులకు అర్జీలను సమర్పించారు. వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్, మండల పరిషత్ అధికారి లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

## మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన

### సమస్యల పరిష్కారంలో ప్రజావాణితో వేగవంతం ఎంపీడీఓ కృపాకర్ వెల్లడి

ఎండపల్లి, ఆగస్టు 17,ప్రజాజ్యోతి: మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఎండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో,ప్రారంభమైందిఎంపీడీవో కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి




వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు, స్వీకరించారు.వివిధ గ్రామాల ప్రజలు సంక్షేమ పథకాలు, పింఛన్లు, భూ సమస్యలపై పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర 11 రకాల వినతులను సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు నేరుగా అధికారులకు సమస్యలు వివరించడంతో ప్రజావాణికి మంచి స్పందన లభించింది.వినతులను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృపాకర్ తెలుపుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యలు విన్నవించుకునే అవకాశం కల్పించారు. ప్రతి వినతిని సంబంధిత అధికారులు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని , సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

కోరుట్ల రూరల్, ఆగస్టు 17(ప్రజా జ్యోతి) కోరుట్ల మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ–ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. విద్యార్థులు ఈ నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదువుకోవాలని సర్పంచ్ రంజిత్ రెడ్డి ఆకాంక్షించారు.



## కాయిత శంకర్ వర్ధంతి సందర్భంగా పుస్తకాల పంపిణీ

చొప్పదండి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కాయిత శంకర్ 19 వ వర్ధంతి



సందర్భంగా తన కుమారులు కాయిత వంశీ , కాయిత సాయి కలిసి గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలల్లో పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య , దుశాంత్ రెడ్డి , పలోజీ వెంకటరమణ, గుంట ఐలయ్య , నాగసముద్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై రెండు పాడి గేదలను ఇవ్వాలి

గంభీరావుపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి); పాడి గేదెలపై 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వాలని గంభీరా



వుపేట మండలానికి చెందిన కరీంనగర్ డైరీ అధ్యక్షులు కోటయ్య గారి రాజేందర్ రెడ్డి తో పాటు పలువురు పాడి రైతులు సోమవారం కరీంనగర్ లోని పాడి రైతుల ర్యాలీలో పాల్గొని, అధ్యక్షులు, కార్యదర్శులకు, పాడి రైతులు అందరు కలిసి కరీంనగర్ డైరీ నుండి కలెక్టర్ ఆఫీస్ వర. ఈ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ, లీటర్ పాలకు ప్రభుత్వం లీటర్ కు నాలుగు రూపాయల పెండింగ్ ఇన్సెంటివ్ విడుదల చేయాలని, ప్రతి రైతుకు 50 శాతం సబ్సిడీపై రెండు పాడిపశులు ఇవ్వాలని మరియు. ధరణిలో కరీంనగర్ డైరీ పేరు మీద ఉన్న భూమిని భూభారతిలో తెలంగాణ ఫెడరేషన్ మీద మార్చాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో గంట రమేష్ , శంకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ట్యాంక్ బండ్ "సర్వాయి పాపన్న గౌడ్ "విగ్రహఆవిష్కరణకు తరలి రండి

### జై గౌడ ఉద్యమ నాయకుడు ముష్కం దత్తాత్రేయ గౌడ్

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 17( ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జై గౌడ ఉద్యమ నాయకుడు ముష్కం దత్తాత్రేగౌడ్ మాట్లాడుతూ మంగళవారం రోజున ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్న ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు పాల్గొంటారు కాబట్టి మన గౌడ సోదరులందరూ ట్యాంక్ బండ్ దగ్గర విగ్రహావిష్కరణకు సాయంత్రం నాలుగు గంటలకు రావాలని ఒక ప్రకటనలో కోరారు



## ముస్తఫా నగర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గంభీరావుపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామంలో పలు అభివృద్ధి లో భాగంగా సీసీ రోడ్డు పనులు సోమవారం సర్పంచ్ బండ సుకన్య మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివంది దేవేందర్ వార్డు సభ్యులు చెరిపెల్లి



సరస్వతి వీరబోయిన రమేష్ దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ చేరుపల్లి సాగర్ మారబోయిన లావణ్య గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్ గ్రామ పెద్దలు వివిధ అన్ని పార్టీల నాయకులు బండ దేవయ్య బండ రవికుమార్ కొక్కు రాజయ్య, కూడెల్లి ప్రవీణ్ కుమార్ బండ రమేష్ కుడుకల తిరుపతి, నర్సింలు, కిషన్, ఎల్లం, సురేందర్, తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలోనే ప్రజావాణి కార్యక్ర మం ,ప్రజలుసద్వినియో గంచేసుకోవాలి

వేములవాడ,ఆగస్టు,17:ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ప్ర జావాణి కార్యక్ర మాన్ని మం డల ప్రజలందరూ సద్విని యో గంచేసుకోవాలనివేములవాడ, అర్బన్,తాసిల్దార్ ,ప్రజావాణికన్వీనర్ కోరారు. వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతిసోమవారం




ప్రజావాణికార్యక్రమం నిర్వహించడంజరుగుతుందనిఅన్నారు. మండలప్రజలుతమసమస్యలను ప్రజావాణిలోదరఖాస్తుఇ చ్చిస మ స్యల నుప రిష్ కరించుకోవాల న్నారు. తెలంగాణప్రభుత్వము మండలప్రజలసౌకర్యంకోసం మండలస్థాయిలోనే ప్రజావాణికార్యక్రమన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయంపది గంటల నుంచిమధ్యాహ్నం ఒంటిగంటవరకు ప్రజావాణికార్యక్రమం ఉంటుందన్నారు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఉంటారని ప్రజలు మీసమస్యలపైదరఖాస్తు ఇచ్చిమీసమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈరోజు ప్రజా వాణిలో 7దరఖాస్తు లు వచ్చి నావి అందులో, రెవిన్యూ 5, వెటర్నరీ 1, హౌసింగ్ 1,పెన్షన్ ల కొరకు 4,వచ్చినట్లు,7ఆన్లైన్ చేసినట్లు వెల్లడించారు.

## గోపాలరావు పేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించండి

### ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

రామడుగు, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి): గోపాలరావు పేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని సోమవారం గోపాలరావు పేట గ్రామస్తులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పలు గ్రామాలను కలుపుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఇప్పటికీ అది తుది దశలోనే ఉన్నందున రెవెన్యూ సేవలు పొందేందుకుగాను గ్రామస్తులకు మండలం దూరంగా ఉండడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే సత్యం గర్షకుర్తి గ్రామాన్ని మండలం గా చేస్తానని హామీ ఇవ్వడంతో మళ్లీ గోపాల్రావుపేట గ్రామం మండల కేంద్రంగా ప్రకటించాలని వాదన ముందుకు వచ్చింది. గోపాల్రావుపేట గ్రామస్తులు కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి గోపాలరావుపేట గ్రామాన్ని చాలామంది ప్రజాప్రతినిధులు మండల కేంద్రంగా ప్రకటిస్తానని చెబుతున్నారే తప్ప మా కల కలగానే మిగిలిందని ఈ ప్రభుత్వమైనా ప్రత్యేక చొరవ చూపి మండల కేంద్రంగా ప్రకటించాలని సోషల్ మీడియా వేదికగా వినతులు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కథలాపూర్ ప్రజావాణికి 9 దరఖాస్తులు

కథలాపూర్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను అధికారులకు సమర్పించారు. ఇందులో




రెవెన్యూ శాఖకు సంబంధించి 2, ట్రాన్స్‌కోకు 2, వ్యవసాయ శాఖకు 1, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ శంకర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా మోహన్‌రెడ్డి బాధ్యతలు

బుగ్గారం ఆగష్టు 17(ప్రజాజ్యోతి ): బుగ్గారం మండల విద్యాధికారిగా అన్నాడి మోహన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంఈఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకోవడంతో, బుగ్గారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మోహన్ రెడ్డిని ఎంఈఓగా నియమించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అందరి సహకారంతో మండలంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, విద్యారంగంలో బుగ్గారం మండలాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మోహన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, శ్రీలత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయ్‌కుమార్, సతీష్‌రావు, కొమరయ్య, రాజేష్, అశోక్, ప్రకాష్, ఎంఆర్‌సీ సిబ్బంది పురుషోత్తం, రాజేష్, హరిత, సమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఎండపల్లి,ఆగస్టు 17, ప్రజా జ్యోతి : మండలంలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి కోరారు. ఈ మేరకు సోమవారం




మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో వసతుల కొరత ఉందన్నారు.అక్కడక్కడ ప్రహరీ గోడలు లేకపోవడంతో వీధికుక్కలు పాఠశాలల్లోకి ప్రవేశించే ప్రమాదం ఉందని దీంతో విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందన్నారు.అలాగే ఉన్నత పాఠశాలల్లో మూత్రశాలల నుంచి దుర్గంధం వెదజల్లుతోందని, స్కావెంజర్లు లేకపోవడంతో పాఠశాలల్లో పరిశుభ్రత లోపిస్తోందన్నారు. ప్రభుత్వం, అధికారులు సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని కోరారు. మండల వ్యాప్తంగా పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని చెన్న కుమారస్వామి కోరారు.

## ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న వెంగల్ రెడ్డికి ఘన సన్మానం

ముస్తాబాద్ ఆగస్టు 17( ప్రజా జ్యోతి ): ఎన్‌డీపీసీఎల్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వెంగల్ రెడ్డి ఆగస్టు 15న ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం తెర్లుమద్ది గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రజలు వెంగల్ రెడ్డి సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావం, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైతి నవీన్, కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, అంతడుపుల మంజుల, దేవయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు బైతి యాదగిరి, బైతి కనకయ్య, మధునూరి పరశురాములు, రాజలింగయ్య తదితరులు పాల్గొని వెంగల్ రెడ్డిని అభినందించారు.



### గూడూరు గ్రామంలో దశ దీన కర్మ
# కార్యక్రమంలో పాల్గొన్న వేంసూరు మట్టా

**వేంసూరు ఆగస్టు 17 ప్రజాజ్యోతి** మండలం గూడూరు గ్రామంలో పెద్దలు రావుల వెంకటేశ్వరరావు సతీమణి రావుల సీతమ్మ దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



### జానీ మియా మృతదేహానికి
# నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నేతలు

● జానీమియా మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం

**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేక్ జానీమియా(48) గుండెపోటుతో మృతి చెందిన జానీ మియా మృతదేహానికి నివాళులు సోమవారం అర్పించిన ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రి పువ్వాడ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్, బీఆర్ఎస్ నాయకులు వీరునాయక్, బచ్చు విజయ్ కుమార్, గుత్తా రవి, పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి తదితరులు జానిమీయాకు నివాళులు అర్పించారు. జానీమియా కుటుంబ సభ్యులకు ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన పువ్వాడ.. పార్టీ అండగా ఉంటుందని పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి..!

● వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలిస్తాం..: ఎంపీడీవో అశోక్ కుమార్

**రఘునాథపాలెం: ప్రజాజ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రఘునాథపాలెం ఎంపీడీవో అశోక్ కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 7 రకాల సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలం ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు వైద్య ఆరోగ్య శాఖకు, మండల పంచాయతీ విభాగానికి సంబంధించి రెవెన్యూ విభాగానికి ,గృహనిర్మాణ శాఖ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలిస్తాం, పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణి కి 17 శాఖల అధికారులు హాజరవుతారని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్వేత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# నేడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి నిర్వహణ

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నేడు ఉదయం 9.00 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం నిర్వహించి,విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



### నేడు ఐడిఓసి కార్యాలయంలో
# దిశా కమిటీ సర్వసభ్య సమావేశం

● సమావేశానికి హాజరుకానున్న ఖమ్మం ఎంపీ రామసహాయం
● అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష: జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 17,(ప్రజా జ్యోతి)** నేడు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో దిశా కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తెలిపారు ,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి దిశా కమిటీ కో-చైర్మన్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జడ్పీ చైర్మన్, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా కార్యక్రమాల అమలు తీరు, పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన సమగ్ర నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ● ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వే నెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దున ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని, 1950 మ్యాపు ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు.మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





### ముసాయిదా ఓటరు జాబితా విడుదల క్లెయిమ్‌లు,
# అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
● ఖమ్మం జిల్లాలో 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
● 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు
● ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా, గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందన్నారు. ఇందులో 5,24,894 మంది పురుష, 5,60,973 మంది మహిళా, 60 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,33,004 మంది అంటే 12.24 శాతం ఓటర్లను అనామలీస్ గుర్తించగా, 43,131 మంది అంటే 3.97 శాతం ఓటర్లకు మ్యాపింగ్ కానట్లు గుర్తించినట్లు మొత్తం 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి.నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాలి.ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేనట్లయితే బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సీఈఓతెలంగాణ .నైస్ .ఇన్ వెబ్‌సైట్ ద్వారా తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు లేనట్లయితే లేదా వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 16,2026లోగా అభ్యంతరాన్ని సమర్పించవచ్చని తెలిపారు.అదేవిధంగా అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారమ్-6 ద్వారా సెప్టెంబర్ 16లోగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు.అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు. ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజకవర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. చనిపోయిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు తెలియజేయడానికి ఫారమ్-7,మొబైల్ నంబర్ నవీకరణ, చిరునామా మార్పు, ఓటరు గుర్తింపు కార్డులో వివరాల సవరణలకు ఫారమ్-8 వినియోగించుకోవచ్చని వివరించారు.¬ క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు,అభ్యంతరాలు సమర్పించవచ్చని తెలిపారు.క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని చెప్పారు.అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకునేలా సహకరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన వివరాల కోసం బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి, ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించవచ్చని, అలాగే టోల్‌ఫ్రీ 1950కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం,ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ,బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధులు బి.వేణు గోపాల్, సతీష్ బాబు,ఎం.రమేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఎం డి.తిరుపతి రావు, కె.ప్రకాశం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు,సిహెచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు, జి.సూర్య నారాయణ, బిఎస్పీ వేల్పుల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బుగూడెం పాఠశాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆకస్మిక తనిఖీ

● విద్యార్థుల చదువు, రాత సామర్థ్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే ● పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అబ్బుగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయం నుంచి పాఠశాలలో కొనసాగుతున్న తరగతి బోధనను పరిశీలించిన ఆయన విద్యార్థుల విద్యా సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులు చదవడం, రాయడంలో ఏ మేరకు ప్రావీణ్యం సాధించారో ఒక్కొక్కరిని పరిశీలించి వారి సామర్థ్యాలను అంచనా వేశారు. విద్యార్థుల ప్రతిభ పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో క్రమశిక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తి పెంచేందుకు బోధనను మరింత సులభతరంగా, ఆసక్తికరంగా కొనసాగించాలని తెలిపారు. పాఠశాలకు ప్రహరీ, అదనపు తరగతి గదులు, వంట షెడ్డు మంజూరు చేసినందుకు పాఠశాల తరఫున ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తూ విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మరకల లక్ష్మారెడ్డి, మిద్ది శివాజీ, సేవా తిరుపతిరావు, లంకా కృష్ణ, అర్జునరావు, మోటపోతుల సారయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. లక్ష్మణ్, ఉపాధ్యాయులు జి. రామ్మోహన్, ఎం. సుభద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఖమ్మం ఎంపీ రఘురామి రెడ్డి, ఎమ్మెల్యే జారె

● యర్రగుంట, రామకృష్ణాపురంలో సీసీరోడ్ల ప్రారంభం ● మద్రిగూడెంలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో సోమవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామి రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పూర్తయిన పనులను ప్రారంభించడంతో పాటు, చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా యర్రగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మద్రిగూడెం గ్రామంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రామకృష్ణాపురం గ్రామంలో నూతనంగా పూర్తి చేసిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.







## పరిశ్రమలతో విద్యార్థుల కనెక్ట్ చేసే యత్నం

### జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి వివేక్

మెదక్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రశాంత్ కిషోర్ ప్రమాణం

పాట్నా,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్(పీకే) ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం బీహార్ శాసనసభలో స్పీకర్ ప్రేమ్ కుమార్ సమక్షంలో బంకిపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆగస్టు 3వ తేదీన బీహార్‌లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో పీకే ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 1995 నుండి బీజేపీ కంచుకోటగా ఉన్న ఈ స్థానాన్ని దక్కించుకున్న పీకే.. బీజేపీకి గట్టి దెబ్బ కొట్టి చరిత్రాత్మక ఎన్నికల రంగ ప్రవేశం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 64,151 ఓట్లు సాధించిన పీకే.. బీజేపీకి చెందిన నీరజ్ కుమార్‌ను 19,324 ఓట్ల తేడాతో ఓడించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్యసభకు వెళ్లడంతో.. బంకీపూర్ అసెంబ్లీ సీటు ఖాళీ అయ్యింది. దీంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో పోటీ చేసిన పీకే.. ఎవరూ ఊహించని రీతిలో విజయం ఢంకా మోగించి.. బిహార్ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

## భారతీయ టీనేజర్ గిన్నిస్ రికార్డు

న్యూఢిల్లీ,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): పదహారేళ్ల వయసులో టీనేజర్లు తాము ఏ రంగాన్ని ఎంచుకోవాలో తెలియక మల్లగుల్లాలు పడుతుంటారు. కానీ ఓ భారతీయ టీనేజర్ మాత్రం తనకు నచ్చిన రంగాన్ని ఎంచుకోవడమే కాకుండా అందులో గిన్నిస్ రికార్డు కూడా సృష్టించాడు. ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్న లక్ష్మణన్ మేయప్పన్ అత్యంత పిన్నవయస్కుడైన సీఏగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తాజాగా చోటు సంపాదించాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అతడికీ అరుదైన గుర్తింపు లభించింది. ప్రస్తుతం మేయప్పన్ సెంచర్గ్ ÷నాన్షియల్ అనే సంస్థలో సీనియర్గ్ ÷నాన్షియల్ రీసెర్చ్ ఎనలిస్టుగా ఉన్నాడు. అతడి అసాధారణ ప్రజ్ఞ గురించి కంపెనీ స్వయంగా ప్రకటించింది. కొవిడ్ సమయంలో అకౌంటింగ్‌పై మేయప్పన్‌కు మక్కువ ఏర్పడింది. స్వయంగా సీఏ అయిన అతడి తల్లి అకౌంటింగ్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలను తనయుడికి పరిచయం చేయడంతో ఆసక్తి ఏర్పడింది. దీంతో, తాను ఏసీసీఏ పరీక్షలు పాసై సీఏ కావాలని నిర్ణయించుకున్నాడు. 10వ తరగతి పరీక్షల తరువాత ఏడాది పాటు కష్టపడి 2021లో ఏసీసీఏ (అసోసియేషన్ ఆఫ్ చా÷-టర్గ÷డ్ సర్టి÷డ్ అకౌంటెంట్స్) పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. కేవలం 16 ఏళ్ల 141 రోజులు చిరు ప్రాయంలోనే చా÷-టర్గ÷డ్ అకౌంటెంట్‌గా మారాడు. తనకు గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కడంపై మేయప్పన్ హర్షం వ్యక్తం చేశాడు. 'ఇది నాకెంతో విలువైనది. చదువు అనేది నేనెప్పుడు ఒక రేసులా భావించలేదు. ఆర్థికరంగాన్ని అర్థం చేసుకునేందుకే ప్రాధాన్యం ఇచ్చాను. అన్ని కాలాలకు అనువైన నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టిపెట్టాను. ఆసక్తితో ఏదైనా నేర్చుకుంటే ఫలితాలు అర్థవంతంగా ఉంటాయి' అని అన్నాడు. భారత్‌లో సీఏ పరీక్షలకు హాజరయ్యేందుకు కనీసం 12వ తరగతి పాసై ఉండాల్సిన విషయం తెలిసిందే. అయితే, బ్రిటన్‌కు చెందిన అసోసియేషన్ ఆఫ్ చా÷-టర్గ÷డ్ సర్టి÷డ్ అకౌంటెంట్స్ (ఏసీసీఏ) పరీక్షకు హాజరయ్యేందుకు కనీస విద్యార్హత 10వ తరగతే. ఏసీసీఏకు మొత్తం 180 దేశాల్లో గుర్తింపు ఉంది.

## ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది

### ప్రచారం, ఫలితం మాత్రం కాంగ్రెస్‌ది
### సనత్‌నగర్ టిమ్స్‌పై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్17(ప్రజాజ్యోతి): ఆలోచన, ఆచరణ కేసీఆర్‌ది అయితే.. ప్రచారం కాంగ్రెస్‌ది అన్నట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చినట్టే.. కేసీఆర్ ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవంపై ఆయన స్పందించారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చుకుంటూ పోయి, చివరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న దవాఖానలో కూడా పూర్తిస్థాయి వైద్య సేవలు



అందుబాటులోకి తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మించిన హాస్పిటల్‌ను కేవలం ఓపీ సేవలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చినంత సులువుగా హాస్పిటల్ కట్టిన చరిత్ర మార్చలేవన్నారు. హైదరాబాద్‌కు మూడు వైపులా మూడు టిమ్స్ హాస్పిటల్స్ (అల్వాల్, సనత్‌నగర్, ఎల్బీనగర్) ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలన్నది కేసీఆర్ ఆలోచన. కరోనా తర్వాత భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వందేళ్ల ముందు చూపుతో కేసీఆర్ ÷ఎ౦÷ాలకు రూపకల్పన చేశారన్నారు. 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాకానలకు శంకుస్థాపన చేసి చరిత్ర సృష్టించారు. ప్రణాళిక కేసీఆర్‌ది.. శంకుస్థాపన కేసీఆర్‌ది.. నిధులు విడుదల చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఒక్కో ఆసుపత్రి వెయ్యి పడకల సామర్థ్యంతో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో నిర్మించే మూడింటి నిర్మాణానికి రూ.2,679 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా సాగిన పనులు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నత్తనడకన సాగాయి. సకాలంలో పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ కాలంలో పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండా, కేవలం ప్రచారం కోసం నేడు ÷ఎ౦÷ా సనత్‌నగర్‌ను ప్రారంభిస్తున్నారు. కనీసం హాస్పిటల్‌కు నీటి సరఫరా కూడా కల్పించలేదు అంటే పేదల వైద్యం పట్ల వీరికి ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థం అవుతుంది. కేసీఆర్ పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఆలోచిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల నుంచి ఫీజులు వసూలు చేయాలని నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కండ్లు తెరవండి. కేసీఆర్ ఎంతో ముందుచూపుతో మొదలు పెట్టిన టిమ్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అంతా నేనే..




మొదటిపేజీ తరువాయి..

చర్చ అధికార వర్గాల్లో వినిపిస్తోంది. ఎమ్మెల్యేలు లేదా స్థానిక రాజకీయ నాయకత్వం సూచనలకు అనుగుణంగా పనిచేయకపోతే తమకు ఎప్పుడు బదిలీ ఉత్తర్వులు వస్తాయోననే ఆందోళన కొందరు అధికారుల్లో ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. డివిజన్ స్థాయి అధికారి నుంచి మండల, గ్రామ స్థాయి అధికారుల వరకు ఇదే తరహా అనిశ్చితి ఉంటే, వారు తమ విధులను స్వతంత్రంగా నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. "నిబంధనల ప్రకారం పనిచేస్తే సరిపోతుందా? లేక స్థానిక రాజకీయ నాయకత్వం అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుందా?" అనే సందేహం అధికారుల్లో నెలకొంటే అది పరిపాలనా వ్యవస్థకు మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### బదిలీ ఎప్పుడు వస్తుందోననే భయంతో విధులు..?

జిల్లా స్థాయి నుంచి డివిజన్, మండల, గ్రామ స్థాయి వరకు అధికారులు తమ పదవీకాలంపై భరోసాతో పనిచేయాల్సిన అవసరం ఉంది. అయితే తమ నిర్ణయం స్థానిక రాజకీయ నాయకత్వానికి నచ్చకపోతే బదిలీ అయ్యే అవకాశం ఉందనే భావన అధికారుల్లో నెలకొంటే, వారు స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో నిబంధనల ప్రకారం కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన సందర్భంలో కూడా "దీని వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే నా పరిస్థితి ఏమిటి?" అనే ఆలోచన అధికారులను వెంటాడే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం కంటే, రాజకీయ అనుకూలతకు ప్రాధాన్యత పెరిగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### సంక్షేమ పథకాలపై కూడా రాజకీయ నీడ..?

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హత, నిబంధనలు, క్షేత్రస్థాయి పరిశీలనకు ప్రాధాన్యత ఉండాల్సి ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రాజకీయ సిఫార్సుల ప్రభావం పెరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి అర్హుల జాబితాలను రూపొందించినప్పటికీ, చివరి దశలో రాజకీయ సిఫార్సులు ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయం కొందరు ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. దీంతో "అధికారుల పరిశీలన ఎందుకు? తుది నిర్ణయం రాజకీయంగా ప్రభావితమైతే అధికారుల పాత్ర ఏమిటి?" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు అందాలంటే రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### పదేళ్లు పార్టీ జెండాని మోసిన వారెక్కడ..?

ప్రభుత్వం మారిన తర్వాత అధికారంలోకి వచ్చిన పార్టీకి కొత్తగా చేరే నాయకులు, అధికార కేంద్రాలకు దగ్గరయ్యే వర్గాలు కనిపించడం సహజమే. కానీ కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు, నాయకులకు గుర్తింపు ఎక్కడ? అనే ఆవేదన మాత్రం క్షేత్రస్థాయిలో వినిపిస్తోంది. గత పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ పార్టీని విడిచిపెట్టకుండా పనిచేసిన నాయకులు ఉన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగిన కార్యకర్తలు ఉన్నారు. పార్టీ కార్యక్రమాల కోసం సొంత డబ్బు ఖర్చు చేసిన వారు ఉన్నారు.

ఇప్పుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమకు నామినేటెడ్ పదవులు, పార్టీ బాధ్యతలు, ఇతర అవకాశాల్లో తగిన ప్రాధాన్యత లభించడం లేదని కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అధికారం లేనప్పుడు మేమే పార్టీకి అండగా నిలిచాం... అధికారం వచ్చిన తర్వాత మమ్మల్ని ఎందుకు గుర్తించడం లేదు?" అనే ఆవేదన పలువురు కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.

### ఎమ్మెల్యే మారారు...
### చుట్టూ ఉన్నవారు మాత్రం మారలేదనే విమర్శ

ప్రభుత్వం మారిన తర్వాత పలుచోట్ల ఎమ్మెల్యేలు మారారు. అయితే గతంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యే చుట్టూ కనిపించిన కొందరు నాయకులు, ప్రస్తుతం కొత్త ఎమ్మెల్యేల చుట్టూ కూడా కనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో "ముఖం మారింది కానీ వ్యవస్థ మారలేదా?" అనే చర్చ కార్యకర్తల్లో జరుగుతోంది. గత అధికారంలో అన్ని రకాల ప్రయోజనాలు పొందిన వారే కొత్త అధికార కేంద్రాల దగ్గర కూడా కొనసాగితే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసిన వారికి ఎప్పుడు అవకాశం వస్తుందనే ప్రశ్న ద్వితీయ శ్రేణి నాయకత్వంలో నెలకొంటోంది.

### స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూపులు!:

కొంతమందికి రాజకీయ పదవులు లభించాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు నిరాశకు గురవుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికలు జరిగితే గ్రామ, మండల స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన వారికి రాజకీయంగా ఎదిగే అవకాశం లభిస్తుందని వారు భావిస్తున్నారు. కానీ ఎన్నికలు ఆలస్యం కావడంతో తమ రాజకీయ భవిష్యత్తు ఎటువైపు అన్న అయోమయం వారిలో నెలకొంటోందని తెలుస్తోంది. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు బలమైన నాయకత్వం లేకుండా పార్టీకి క్షేత్రస్థాయిలో పట్టు సాధించడం కష్టమవుతుందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

### భజన'కు ప్రాధాన్యత... కష్టపడిన వారికి నిరాశ...?

ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతూ వ్యక్తిగత విధేయత చూపించే వారికి ప్రాధాన్యత లభిస్తోందని, పార్టీ కోసం నిజంగా పనిచేసిన వారికి మాత్రం అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కొన్ని నియోజకవర్గాల్లో వినిపిస్తున్నాయి. పదవులు, నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టులు, ఇతర రాజకీయ అవకాశాల్లో పార్టీ కోసం పనిచేసిన వారి కంటే అధికార కేంద్రానికి దగ్గరగా ఉండేవారికే ప్రాధాన్యత లభిస్తోందనే భావన కార్యకర్తల్లో అసంతృప్తికి కారణమవుతోంది. ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే పార్టీకి అంకితభావంతో పనిచేసే క్యాడర్‌లో నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రజా పాలన అంటే బారికేడ్లు తొలగించడమేనా..?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ వద్ద బారికేడ్లను తొలగించి ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉంటుందనే సందేశాన్ని ఇచ్చింది. అది ప్రజల్లో మంచి స్పందనను తీసుకువచ్చింది. అయితే క్షేత్రస్థాయిలో ప్రజా పాలనకు అసలైన కొలమానం అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేస్తున్నారా? సంక్షేమ పథకాలు అర్హత ఆధారంగా అందుతున్నాయా? కార్యకర్తలకు గుర్తింపు లభిస్తోందా? స్థానిక సంస్థలకు ప్రజాస్వామ్య ప్రాతిపదికన బలం కల్పిస్తున్నారా? అన్నదేనని ప్రజలు, నాయకులు పేర్కొంటున్నారు.

### గతం నుంచి పాఠాలు... లేక అదే పునరావృతమా..?

బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే కేంద్రంగా అధికార కేంద్రీకరణపై వచ్చిన విమర్శలు చివరకు ఆ పార్టీపై ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తిలో ఒక భాగంగా మారాయని రాజకీయ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఎమ్మెల్యేల ప్రభావం అధికార వ్యవస్థపై పెరుగుతోందనే విమర్శలు బలపడితే, అది భవిష్యత్తులో పార్టీకి రాజకీయంగా ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని పలువురు నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడం ఒక విజయం. కానీ ఆ అధికారాన్ని ప్రజల కోసం, కార్యకర్తల కోసం, స్వతంత్ర పరిపాలన కోసం వినియోగించడం మరో పెద్ద బాధ్యత. అధికారులపై బదిలీ భయం లేకుండా పనిచేసే వాతావరణం, సంక్షేమ పథకాల్లో పారదర్శకత, పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు, గ్రామ–మండల స్థాయిలో బలమైన నాయకత్వం, స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు—ఇవే ప్రజా పాలనకు అసలైన కొలమానాలుగా నిలుస్తాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### పాలకులు మారితే సరిపోదు...
### పాలనా సంస్కృతి మారాలి

గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రస్తుత ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని, ఎమ్మెల్యేలకు రాజకీయ బాధ్యతలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం నిబంధనల ప్రకారం స్వతంత్రంగా పనిచేసే వాతావరణం కల్పించాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి. అదే సమయంలో పార్టీ కోసం సంవత్సరాల తరబడి పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి తగిన ప్రాధాన్యత కల్పించి, గ్రామం నుంచి మండలం వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. లేకపోతే "పేరు ప్రజా పాలన... పద్ధతి మాత్రం పాత పాలనే" అన్న విమర్శలు మరింత బలపడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

– దొమ్మటి రాజేష్

# కార్పొరేట్‌కు ధీటుగా ఆస్పత్రులు

మొదటిపేజీ తరువాయి..

పెంచుతున్నామని తెలిపారు.తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే



విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి.2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు. కెసీఆర్, కేటీఆర్ 2034 వరకు మారకూడదని, ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా.వాళ్ల అబద్దాలు చెప్పడం మాననంత కాలం నేను ఇలాగే నిజాలు చెబుతూనే ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# యువ నాయకులకు ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

అప్పగించారు. పార్టీలో కీలకమైన జాతీయ ఉపాధ్యక్ష పదవులకు పలువురు సీనియర్ నేతలను నియమించారు. మాజీ రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ జయ్ పాండా, ఆంధ్రప్రదేశ్‌కు డీ పురందేశ్వరి, రేఖా వర్మ తదితరులకు ఈ బాధ్యతలు దక్కాయి. మొత్తం 13 మంది కొత్త జాతీయ ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం ప్రత్యేకంగా నిలిచింది. వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషి, భారతి ప్రవీణ్ పవార్, మన్‌ప్రీత్ సింగ్ బాదల్, లాల్ సింగ్ ఆర్య, ప్రొఫెసర్ ఎం. నాగరాజ, ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్, మధుచంద్ర కర్




తదితరులు కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. జాతీయ కార్యదర్శుల జాబితాలోనూ పలు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించారు. మధ్యప్రదేశ్ నుంచి కవితా పటిదార్, కేరళ నుంచి కె. సురేంద్రన్, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి డాక్టర్ భోలా సింగ్, జార్ఖండ్ నుంచి ప్రదీప్ వర్మ, గుజరాత్ నుంచి జగదీశ్ ఇశ్వర్‌భాయ్ పటేల్ నియమితులయ్యారు. దిల్లీ నుంచి సందీప్ పాఠక్, స్వదేశ్ సింగ్, జై ప్రకాశ్, నాగాలాండ్ నుంచి ఫాంగ్నోన్ కొన్యాక్, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి సంగీత యాదవ్, కేరళ నుంచి అనిల్ ఆంటోనీ, తమిళనాడు నుంచి ఎం. వెంకటేశన్, బంగాల్ నుంచి మనోజ్ టిగ్గా, బిహార్ నుంచి సిద్ధార్థ్ శంభు, అసోం నుంచి మృగాంక దేవ్ బర్మన్, గుజరాత్ నుంచి రోహన్ గుప్తాకు జాతీయ కార్యదర్శుల బాధ్యతలు అప్పగించారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు మరోసారి బీజేపీ జాతీయ కోశాధికారి బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఆర్థిక వ్యవహారాలను ఆయన పర్యవేక్షించనున్నారు. రాజ్యసభ సభ్యుడు తరుణ్ చుగ్‌ను కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమించారు. గుజరాత్ ఎంపీ హేమాంగ్ జోషికి బీజేపీ యువమోర్చా బాధ్యతలు అప్పగించగా., ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రూప్ కుమారి చౌధరీ మహిళా మోర్చాను పర్యవేక్షించనున్నారు. బీజేపీ మీడియా విభాగంలోనూ కీలక బాధ్యతలను ఖరారు చేసింది. లోక్‌సభ ఎంపీ అనిల్ బలూనీ మీడియా కన్వీనర్‌గా కొనసాగనున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆశిశ్ ఉషా అగర్వాల్, దిల్లీకి చెందిన ప్రదీప్ భండారీ, సిద్ధార్థ్ యాదవ్ కో-కన్వీనర్లుగా వ్యవహరించనున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దీపక్‌కు సోషల్ మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. పార్టీ ప్రచార వ్యూహాల్లో సామాజిక మాధ్యమాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967